# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 6, మే 2023 | 16 పేజీలు


## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



2 లో..

వీణవంకలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఈటల 16లో...

## మే 15 నుండి నిర్వహించు సిఎం కప్ క్రీడా పోటీలకు పగడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

### క్రీడాకారుల ఎంపికకు మండల, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



2లో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించు సీఎం కప్ 2023 క్రీడా పోటీలకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 క్రీడా పోటీల ఏర్పాట్లపై ఎంపీడీఓలు, ఎంఈఓలు, జిల్లా ఒలింపియన్ అసోసియేషన్ ప్రతినిధులతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

## ఫంక్షనల్ వర్టికల్స్ అమలుపై నిరంతర పర్యవేక్షణ

- జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్
- పోలీస్ శాఖ అమలు చేస్తున్న వర్టికల్స్ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని ఆదేశం
- ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన 52 మంది పోలీస్ అధికారులకు,సిబ్బందికి ప్రశంస పత్రాలు



16లో...






















# ఆర్మీ జవాన్ అనిల్ మృతితో గ్రామంలో విషాదం



- విలపిస్తున్న కుటుంబ సభ్యులు...నేడు అంత్యక్రియలకు ఏర్పాట్లు
- మంత్రి కెటిఆర్ సంతాపం...కుటుంబానికి అండగా ఉంటాం

**సిరిసిల్ల బ్యూరో, మే 05, ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్ మృతి చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. అనిల్ చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించడం అందరిని కలచివేస్తోంది. హెలికాప్టర్ ప్రమాదంలో జవాన్ అనిల్ మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు సంతాపం వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనిల్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు అనిల్ మరణంపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడ అనిల్ చనిపోవడం పట్ల సంతాపం తెలిపారు. భారత సైన్యానికి చెందిన ద్రువ్ హెలికాప్టర్ గురువారం ఉదయం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో దించేందుకు ప్రయత్నిస్తుండగా కుప్పకూలిపోయింది. మరువా నదీ తీరాన క్షతగాత్రులను హెలికాప్టర్ శకలాలను స్థానికులు గుర్తించారు. ఆర్మీ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడ వారికి సహకరించారు. ఈ ప్రమాదంలో సాంకేతిక నిపుణుడు పబ్బాల అనిల్ (29) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలానికి చెందినవాడు. సిఎఫ్ఎస్ ఏవిఎన్ టెక్నిషియన్ అనిల్ మృతితో జిల్లాలోని మల్కాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పబ్బాల మల్లయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు అనిల్ డిగ్రీ పూర్తి చేసి గత పదకొండు సంవత్సరాలుగా ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్‌కు బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన సౌజన్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఆయాన్, అరవ్‌లున్నారు. కాగా నెల రోజుల క్రితం జవాన్ అనిల్ స్వగ్రామానికి వచ్చాడు. చిన్న కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని అలాగే అత్తగారి గ్రామం కోరెంలో జరిగిన ఒక ఉత్సవంలో పాల్గొన్నారు. పది రోజుల క్రితం తిరిగి విధులకు వెళ్లారు. ఇంతలోనే అనిల్ చనిపోయాడన్న వార్త తెలిసి అతడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అనిల్ మృదేహం శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకురానున్నారు. ఈ మేరకు ఆర్మీ అధికారులు వచ్చి గ్రామంలో అంత్యక్రియల ఏర్పాట్లను పరిశీలించారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతిమయాత్ర రూట్ మ్యాప్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆర్మీ అధికారి విక్రమ్ సింగ్ ఆద్వర్యంలోని బృందం మల్కాపూర్ గ్రామానికి వచ్చింది. అనిల్ కుటుంబ సభ్యులతో అంతిమ యాత్రపై చర్చించింది.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తురువాయి..

- నష్టపోయిన ప్రతీ రైతుకు అండగా ఉంటాం, ప్రతి గింజ కొనుగోలు చేస్తాం
- ర్రాష్ట బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని, అకాల వర్షానికి నష్టపోయిన ప్రతీ రైతుకు అండగా ఉంటామని అన్నదాతలు అధైర్య పడొద్దని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా ఒక్కో కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు తన సొంత డబ్బులతో అందిస్తున్నారు. అందులో భాగంగా కొత్తపల్లి మండల కమాన్‌పూర్ గ్రామంలోని ఐకేపీ కేంద్రం వద్ద పంపిణీ కార్యక్రమం చేపట్టగా మంత్రి గంగుల ముఖ్యఅథిధిగా హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అన్నదాతల కోసం తన సొంత డబ్బులతో మార్కెట్ కమిటీ చైర్మన్ మధు టార్పలిన్లు అందజేయడం అభినందనీయం అని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజా కొనుగోలు చేస్తామని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకుంటామని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లర్లతో మాట్లాడడం జరిగిందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.



# మే 15 నుండి నిర్వహించు సీఎం కప్ క్రీడా పోటీలకు పగడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో మండల, జిల్లా స్థాయి క్రీడాకారులతో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడాపోటీలలో పాల్గొనేల చేసేలా ఏర్పాటు చేసిన కార్యక్రమన్ని విజయవంతం చేయాలన్నారు. ఖోఖో, అథ్లెటిక్స్, వాలిబాల్, కబడ్డి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో పాల్గొనదలచిన వారి వయస్సు 15 నుండి 36 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని మాత్రమే గుర్తించాలనే నిబంధనను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. క్రీడలను నిర్వహించడానికి జిల్లాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలతో పాటు గురుకులాలు, కెజిబివి, సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాలలోని గ్రౌడ్‌లను సిద్ధం చేయాలన్నారు. అవసరాన్ని బట్టి ప్రైవేటు పాఠశాలల వారిని కూడా వాడుకునేందుకు ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. క్రీడలను సజావుగా నిర్వహించడానికి పీఈటీలను నియమించాలని సూచించారు. ఎటువంటి ఘటలను తావు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, ఇందుకొరకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి 8 మంది సభ్యులతో కూడిన జిల్లా, మండల స్థాయి కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో క్రీడాకారులను గుర్తించి పోటీలను నిర్వహించాలని, గెలుపొందిన వారిని జిల్లాస్థాయికి, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆడి గెలుపొందిన వారిపి వ్యక్తిగత, టీమ్ గేమ్‌లుగా బంగారు, రజత, కాంస్య మూడు పథకాలు, నగదు బహుమతులను ప్రధానం చేస్తారని తెలిపారు. అనంతరం క్రీడలను నిర్వహించడానికి మండల, జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని తెలిపారు. మహిళా క్రీడాకారులు పాల్గొన్నట్లయితే సాయంత్రం 5 గంటలలోగా క్రీడా పోటీలు పూర్తిచేసి వారిని పంపించాలని తెలిపారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పులకు అనుగుణంగా క్రీడలను నిర్వహించే చోట మెడికల్ క్యాంపులను నిర్వహించాలని, మంచినీరు, ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే సీఎం కప్ 2023ని ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడలు సజావుగా జరిగేలా మండల స్థాయిలో సబ్ ఇన్స్పెక్టర్లను భాగస్వాములను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టెప్పో, అడిషనల్ డిసిపి చంద్రమోహన్, జిల్లా విధ్యాశాఖాధికారి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.రాజావీరు, జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు మహిపాల్, జన్దాన్‌రావు, సంపత్, కబడ్డీ అసోసియేషన్ స్కూల్ గేమ్స్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



మెప్మా ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లిలో మెప్మా ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం మాట్లాడుతూ రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, విద్య,వైద్యం,వ్యవసాయం,విద్యుత్‌లో తెలంగాణ విజయం సాధించిందని,తెలంగాణలో రైతుల జీవన విధానంలో మార్పులు వచ్చాయని అన్నారు.24 గంటల నాణ్యమైన కరెంట్‌తో రైతులు వ్యవసాయం,అనుబంధ రంగాలలో విజయం సాధిస్తున్నారని,రైతు ఏ కారణంతో మరణించిన రైతుభీమా ద్వారా రూ.5 లక్షల పరిహారం కుటుంబానికి కొండత భరోసాగా నిలిస్తుందని అన్నారు.గతంలో నియోజకవర్గంలో 23 వేల ఎకరాలలో సాగుచేస్తే నేడు 64 వేల ఎకరాలలో సాగు జరుగుతుందని,ఇందుకు కారణం సిఎం కెసిఆర్ పనితీరుకు నిదర్శనం అని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో మిషన్ కాకతీయలో భాగంగా 172 చెరువులు బాగు చేసుకున్నామని,దేశంలో వరిధాన్యం దిగుబడిలో అగ్రస్థానంలో తెలంగాణ ఉన్నదని అన్నారు.ప్రతిపక్ష నాయకుల అసత్యప్రచారాలు నమ్మవద్దని,వారు అధికారంలో ఉన్నప్పుడు రైతుకలు ఏం చేశారో చెప్పాలని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో 480 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,గత సంవత్సరంలో 20 కోట్ల వరకు కమిషన్ ద్వారా సొసైటీ,మెప్మా,సెర్ప్ ఆదాయం పొందాయని తెలిపారు.బిజెపి రైతు వ్యతిరేక నిర్ణయాలు డీజిల్,గ్యాస్,పెట్రోల్,మోటర్‌లకు మీటర్‌లు,వ్యవసాయ వ్యతిరేక చట్టాలు ద్వారా రైతులకు చాలా నష్టం జరుగుతుందని అన్నారు.జగిత్యాల నలువైపులా కూరగాయల మార్కెట్‌ల అబివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,కౌన్సిలర్‌లు తోట మల్లికార్జున్,కూతురు రాజేష్,మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి,యూత్ అధ్యక్షులు గిరి,ఉప అధ్యక్షులు ఎనుగుల రాజు,అడ్వకేట్‌లు ఎర్ర నర్సయ్య,రామిడి జగన్,నాయకులు చిత్తరి రవేంష్, సాగర్, మల్లయ్య, పావయ్య, శేకర్, రాజు, నీలి గంగాధర్,సాగర్,మెప్మ రజిత,లావణ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్లతో మాడ్రన్ దోభి ఘాట్ మంజూరు

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ రజక కులస్తుల కోసం రూ.2 కోట్లతో మాడ్రన్ దోభి ఘాట్ మంజూరుకాగా స్థలం సమస్యపై రజక కుల సంఘం నాయకులు,అధికారులు ప్రజాప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి స్థల విషయంలో సత్వర పరిష్కారం చేయాలని,పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్,కౌన్సిలర్లు అవారి శివకేసరి బాబు,కప్పల శ్రీకాంత్,పంబాల రామ్‌కుమార్,కూతురు రాజేశ్,జంబర్తి రాజ్‌కుమార్,ఎమ్మార్వో రాజేంధర్,ఏఈ శరణ్,సర్వేయర్ వెంకట్ నర్సయ్య,నాయకులు కూతురు శేఖర్,అధికారులు రజక కుల సంఘ జిల్లా,మండల పట్టణ అధ్యక్షులు నారాయణ,పోచాలు,రాజు,కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మె ప్రారంభం

## నెల నెల వేతనంతో బాటు, ఉద్యోగ భద్రత కల్పించండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామ పంచాయితీ కార్యాలయ పరిధిల్లో పని చేస్తున్న కారోబార్లు, పంచాయితీ కార్మికులు, మల్టీ ఫర్పస్ వర్కర్లకు కనీసం నెల నెల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ శాంతియుతంగా శుక్రవారం నుండి మండల పరిషత్ ఆవరణంలో నిరవధిక సమ్మె చేస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర నాయకులు బింగి గణేష్ తెలిపారు. వీరు మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని, విధులకు కూడా గైర్హాజర్ తప్ప వేరే మార్గం లేదని అంటున్నారు. కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ప్రత్యేక హోదాతో బాటు కనీస వేతనం 21,500 ఇవ్వాలని, గ్రామపంచాయితీలో పని చేస్తున్న సిబ్బంది అందరికి 51 జీఓ సవరించి కేటగిరిల వారిగా సఫాయి, పంపు ఆఫరేటర్, ఎలక్ట్రిషియన్, ట్రాక్టర్ డ్రైవర్‌లకు హోదా కల్పించి కనీస వేతనం 15,500 ఇవ్వాలని, గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న సిబ్బంది అందరికి గ్రామపంచాయితీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలు ప్రభుత్వమే సిబ్బంది వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలో వేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు ఆర్థిక సాయంతో బాటు వారి కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మారెల్ల రాజేష్, వేల్పుల రాములు, బురికి లక్ష్మన్, గందె అనురాధ వివిధ గ్రామాల కారోబార్లు, పంచాయితీ కార్మికులు, పంపు ఆపరేటర్లు, మల్టీ ఫర్పస్ వర్కర్లు, సఫాయి కార్మికులు తదితరులు పాల్గొన్నారు. మొన్నటి నుండి జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె, నేటి నుండి పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెతో గ్రామాల్లో సమస్యలు నెలకొనే అవకాశం ఉన్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం తప్పదని గ్రామాల్లోని ప్రజావేధిక స్థలాల్లో చర్చలు మొదలైనాయి.



# పంచాయితీ కార్యదర్శులపై ప్రభుత్వ వైఖరి మారాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోవాలని తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి తెలిపారు. మల్లాపూర్ మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో గత ఎనిమిది రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరవధికగా సమ్మె చేస్తున్న జూనియర్ ఫంచాయితీ కార్యదర్శుల శిబిరాన్ని టిజెఎస్ నియోజకవర్గ ఇంచార్జి శుక్రవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇప ్పటికి ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడాల్సిన జూనియర్ కార్యదర్శులు ఇంకా ప్రొహిబిషన్ పీరియడ్‌లోనే మగ్గిపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి ఉద్యోగాల్ని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిజెఎస్ నాయకులు ఎలుక కమలాకర్, పసునూరి శ్రీనివాస్, వన్నెల శశి, బొడ్డు సుధాకర్, పర్రె శంకర్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.




# కొండ్రికర్లలో విద్యుత్ భద్రత సూచనలు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో గ్రామపంచాయితీ వద్ద సర్పంచ్ ఆకుల రాజగంగు ఆధ్వర్యంలో విద్యుత్ రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ విద్యుత్ భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి నవీన్ మాట్లాడుతూ గ్రామంలోవిద్యుత్ ప్రమాదాలు జరగకుండా గ్రామస్థులకు, రైతులకు పలు సూచనలు తెలిపి అలాగే గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలు లూజ్ లైన్ పోల్స్ మీటర్లు వంటి అన్ని రకాల సమస్యలు తీర్చుతామన్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ జగ్గాసాగర్ సబ్ స్టేషన్ నుండి వచ్చే విద్యుత్ ఆధిక లోడు వలన గ్రామానికి సరైన విధంగా విద్యుత్ అందడం లేదని వర్షాలు, గాలి దుమారాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మా రెండు గ్రామాలకు ఏర్పాటు చేసినటువంటి కొనరావుపేట సబ్‌స్టేషన్ నుండి మా కొండ్రికర్ల గ్రామానికి విద్యుత్ లైన్ వేయించాలని విద్యుత్ ఆధికారి నవీన్‌కు కోరారు. అలాగే రైతుల పంట పొలాలకు గ్రామంలో లూజ్ లైన్లకు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయించాలని కోరారు. అనంతరం విద్యుత్ ఎఇ నవీన్‌కు, లైన్‌మెన్ మారుతి, హెల్పర్ శ్రీనివాస్‌లకు సర్పంచ్ ఆకుల రాజగంగు, ఉపసర్పంచ్ గంట రాజేశ్వర్‌లు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, వార్డు మెంబర్ జలందర్, స్వప్న, ఆశోక్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# బుద్ధ విగ్రహం ప్రతిష్టకు భూమి పూజ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



మండలం ధూలికట్ట గ్రామంలోని ఊర చెరువు కట్ట వద్ద గౌతమ్ బుద్ధుని విగ్రహం ఏర్పాటు కోసం శుక్రవారం సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బుద్ధుని 2567 జయంతిన విగ్రహం ఏర్పాటు చేయడానికి పునాది వేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సావిత్రమ్మ,ఉపసర్పంచ్ మధు,సర్పంచి దేవ శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నన్నేని సుధాకర్ రావుతో పాటు బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ


## - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ముత్తారం, ప్రభాతవార్త.**

రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముత్తారం తహాశీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కాంటాలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు గాదం శ్రీనివాస్, లక్కం ప్రభాకర్, కోల విజయ్, ఆకోజు అశోక్, బైరి రాజు, పీక శంకర్, అంబటి చంద్రమౌళి, బొందాలు తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు



# 5వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలోని 5వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 10వరకు శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అర్హులైన వారందరూ కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు నిర్వహించుకుని తగిన మందులు, అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్, ఆధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యువకులకు వాలీబాల్, క్రికెట్ బ్యాట్‌లు అందజేసిన బిజెపి యువనాయకుడు


**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని ఒబులాపూర్ గ్రామ యువకులకు వాలీబాల్ నెటట్, వాలీబాల్, క్రికెట్ బ్యాట్‌లను బిజెపి యువ నాయకుడు పూదరి నిశాంత్ కార్తీకేయ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నిశాంత్ కార్తీకేయ మాట్లాడుతూ యువకులు మద్యానికి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడల్లో రాణించాలని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. క్రీడలతో శారీర దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం లభిసు ్తందని తెలిపారు. క్రీడకు సంబంధించిన చదువులకు సంబంధించి ఉద్యోగాలకు తన వంతు సహాయం తప్పకుండా చేస్తానని యువకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నం శేఖర్, పందెన గంగారెడ్డి, గుండ్ల శేఖర్, రెండ్ల రాజేష్, రేవంత్, నరేష్, మహేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరపేటలో ఆధార్ సెంటర్ క్యాంప్


**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



పట్టణంలోని ఐదవ వార్డు ఆరపేటలో ఆధార్ సెంటర్ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ నిర్వహకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2015సం. కంటే ముందు ఆధార్‌కార్డు తీసుకున్న వారు ఇప్పుడు ఆధార్‌కార్డును ఆప్‌డేట్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు అప్‌డేట్ చేయించాలనుకునే వారు ఇట్టి క్యాంప్ రావాలని తెలిపారు.

# ఘనంగా బద్దుని జయంతి వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



పట్టణంలోని ఇంద్రనగర్‌లో అంబేద్కర్ సంఘ భవనంలో బుద్దుని జయంతి వేడుకలను మెట్‌పల్లి బుద్ద సోసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్దుని విగ్రహానికి సోసైటీ సభ్యులు పూలమాలలు వేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నం పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లోని చిట్‌మల్లి ఆనంద్-లత నూతన గృహ ప్రవేశం జరిగింది. ఈ గృహప్రవేశంలో అన్నం, కూరలు మిగులగా సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించడంతో అట్టి అన్నప్రసాదాన్ని పట్టణ శివారులోని నిరుపేదలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సహాయ కార్యదర్శి జిల్లా ఉదయ్, సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తుల పట్టివేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని బొమ్మెన గ్రామంలో గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నట్లు కోరుట్ల సీఐ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొమ్మెన గ్రామంలో గంజాయి వ్యాపారం చేస్తున్నారన్నా సమాచారం మేరకు కథలాపూర్ ఎస్సై శ్వేత తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గంజాయి వ్యాపారం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు పారిపోగా అందులో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి సుమారు 170గ్రాముల గంజాయి, 2మొబైల్స్, బైక్ స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు తెలిపారు. నిషేదిత గంజాయిని సరఫరా చేసినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఎస్సై శ్వేత,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యదర్శుల డిమాండ్లను పరిష్కరించాలి

కథలాపూర్, ప్రభాతవార్త



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రేడ్ 4ఉద్యోగులుగా గుర్తించి సర్వీస్ కలుపుతూ జీఓ విడుదల చేయాలని జూనియర్ పంచాయితీ అధ్యక్ష, కార్యదర్శులు మోహన్, నర్సారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా వెంటనే ప్రమోట్ చేసి వీరిని రెగ్యూలర్ చేయాలన్నారు. మరణించిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు 20లక్షల నష్టపరిహారం చెల్లిస్తూ కారుణ్య నియామకం ప్రక్రియ చేపట్టి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వైభవ్, రాజశేఖర్, మహేష్, శ్రీగద్దె రాజేష్, పూజ, అరుణ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ స్తూపం అభివృద్ధికి కృషి చేస్తా

ఎలిగేడు,ప్రభాతవార్త :



పురాతన బుద్ధ స్తూపం అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ధూలికట్ట శివారులోని బుద్ధ స్తూపం వద్ద నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకలో పాల్గొని మాట్లాడుతూ విశ్వ మానవాళికి శాంతి కరుణ మైత్రి సందేశానందించిన గౌతమ్ బుద్ధుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,జూలపల్లి ఎంపీపీ మొగురం రమేష్,సర్పంచులు గొల్లె కావేరి భూమేష్,మహంకాళి తిరుపతితో పాటు భౌద్ధ దీక్షవులు పలువురు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టపన మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని పైడిమడుగు గ్రామంలో శ్రీ పంచాయతన మల్లిఖార్జున, మేడలమ్మ, కేతమ్మ ల విగ్రహ ప్రతిష్టపన మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈవేడుకలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,గ్రామ సర్పంచ్ ధమ్మ భీమారెడ్డి, ఎంపీటీసీ గడికొప్పుల మాధురిగోపాల్, పీఏసీఎస్ చైర్మన్‌లు జగన్‌మోహన్‌రావు, గడ్డం అదిరెడ్డి, సర్పంచ్ వనతడుపుల అంజయ్య, యాదవ సంఘ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల రోడ్ల ఊడుస్తూ నిరసన

కోరుట్లరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయా గ్రామాలకు చెందిన పంచాయతి కార్యదర్శులు శుక్రవారం రోడ్ల ఊడుస్తూ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రామకృష్ణ, నవీన్, పృథ్వీ, హకీమ్, శ్రీనివాస్, నరేష్,అనూష, రాజేష్, ప్రశాంత్, మాధవి, పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచి జెడ్పి వైస్ చైర్మన్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ మంజునాథ గ్రామైక్య సంఘం సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ బూర్ల సింధుజ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఉపసర్పంచ్ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఐకేపీ ఏపీఎం సుధాకర్‌లతో పాటు గ్రామైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన మాజీ సర్పంచి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం 2014 ఎన్నికల మేనిఫెస్టోలో బౌద్ధ స్తూపం అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని ఇచ్చిన హామీ మరిచి నిధులు మంజూరు చేయలేదని ధూలికట్ట మాజీ సర్పంచి దేవ శ్రీనివాస్ వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి,సీఎం కేసీఆర్‌తో మాట్లాడి బౌద్ధ స్తూపం అభివృద్ధికి నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వాటర్ ట్యాంకి నుండి కిందికి దిగారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అనవేన రాజేష్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు 14500 రూపాయల విలువజేసే చెక్కు మంజూరు అయ్యింది. శుక్రవారం గ్రామ సర్పంచ్ సముద్రాల రమేష్ చెక్కును అనవేన రాజేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనవేన శంకర్, బిఆర్ఎస్ నాయకులు చిగురు పోశం, ఏట సదయ్య, నీలేష్ తదితరులున్నారు.

# కోరుట్ల వార్త

## ఘనంగా పౌర్ణమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో వైశాఖ శుద్ధ పూర్ణిమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయంలో ఉదయం 5గంటల నుండి సాయంత్రం వరకు పూజ కొనసాగాయి. మధ్యాహ్నం ప్రత్యేక హారతితో పాటూ పల్లకిసేవ నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మెన్ కోటగిరి నాగభూషణం, గజ్జెల్లి లక్ష్మయ్య, అల్లాడిమహేష్, నార్ల ప్రకాష్, మోటూరి రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్ అన్నారు. పట్టణంలోని 22వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనీల్, శృతి, సూపర్‌వైజర్‌లు మజీద్, రజిత, ఎఎన్ఎం సౌజన్య, ఆశావర్కర్ల, అంగన్‌వాడీలు, ఆర్‌పీలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం అందించిన బొద్దుల లక్ష్మణ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో అట్ల మల్లయ్య కూతురు లావణ్య వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు,కెసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాక్షులు,జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి,యువతికి పట్టుచీర,ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. బిసి ఉద్యమ నాయకుడు,జూలపల్లి ముద్దు బిడ్డ బొద్దుల లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మల్లయ్య, కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిపిన నిజమైన నాయకుడు మా లక్ష్మణ్ అన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,మండల యూత్ అధ్యక్షులు జెట్టి సతీష్,జిల్లా నాయకులు అట్ల సంతోష్, వేల్పుల రామ్మూర్తి,సుంకే మధు,అబ్బేంగుల రాజారాం,గుమ్మడి స్వామి,తోవ్వ కనకయ్య,వేల్పుల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా అష్టోత్తర శతకలశాభిషేకం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా 108 అష్టోత్తర శతకలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరాధా రుక్మిణి సత్యభామ సమేత మదనవేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు భాగంగా నిత్యహోమం, నవగ్రహహోమం, అష్టోత్తర శతకలశాభిషేకం, పూలంగి సేవా తులాభారం నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్య కౌశిక ఆధ్వర్యంలో బ్రహ్మోత్స వాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వేద పండితులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారానికై బీసిలు ఏకం కావాలి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు గాజుల నాగరాజు బిసిలకు జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడుతూ బిసిలకు రాజ్యాధి కారం రాదు, బిసిలు అందరు ఒకటి కారు, ఎవరి స్వార్థం వారిదే, తెలంగాణలో 119 నియోజకవర్గాలు ఉన్నాయని, అందులో ఎస్సీ ఎస్టీ మైనార్టీ వాళ్లకు 30 నియోజకవర్గాలు ఉన్నాయని అన్నారు. బిసిలకు పార్టీ లేదని, బిసిలు అందరు ఏకమై ఇప్పటికైనా తమ సత్తా చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి భార్గవ్‌రామ్, పోతంశెట్టి సతీష్‌రాజు, మానాల కిషన్, వంశీ, బాలె వరుణ్‌కుమార్, పెండెం చిన్న గంగాధర్, గాలిపెల్లి గంగాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



చొప్పదండి నియోజవర్గం కొడిమ్యాల మండలానికి చెందిన 18 మంది లబ్దిదారులకు రూ.4.77 లక్షల విలువగల చెక్కులు పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. కొడిమ్యాల మండలంలో కళ్యాణలక్ష్మి లబ్దిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరపున చెక్కుతో పాటు, తన సొంతు ఖర్చులతో చీరను అందజేశారు.

# బిజెపి నేతను పరామర్శించిన ఎమ్మెల్యే

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామానికి చెందిన బిజెపి నేత బొడిపల్లి కోటేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఈటల శుక్రవారం ఆయన ఇంటికి చేరుకుని కోటేశ్వర్ ను పరామర్శించారు.

# సింగరేణిని జేబు సంస్థగా వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

**- బిజెపి రామగుండం కార్పొనరేషన్ మాజీ అధ్యక్షుడు**

**గుండబోయిన లక్ష్మణ్ యాదవ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని జేబు సంస్థగా వాడుకుంటుందని బిజెపి రామగుండం కార్పొనరేషన్ మాజీ అధ్యక్షుడు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. లాభాల బాటాలో ఉన్న సింగరేణి సంస్థను అబాసుపాలు చేస్తూ ఆ సంస్థలో ఉన్న మూల ధనాన్ని అవినీతి, అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా సింగరేణి నష్టాల బాటలో నడిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కారణమవుతుందని అన్నారు. బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, లేకపోతే కార్మికులందరూ తిరగబడి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

# 19న కోల్‌కత్తాలో వేజ్‌బోర్డు సమావేశం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందానికి సంబంధించి 10వ సమావేశం ఈ నెల 19న కోల్‌కత్తాలో జరుగుతుందని కోల్ ఇండియా యాజమాన్యం పేర్కొనట్లుగా బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికీ 9 సార్లు జరిగిన సమావేశాలలో వేతన ఒప్పందానికి సంబంధించి మినిమం గ్యారెంటీ బెన్‌ఫిట్‌తోపాటు ఇతర అంశాలపై అవగాహన కుదిరినప్పటికీ పూర్తి స్థాయి ఒప్పనందం ఖరారు కాలేదని, ఈ నెల 19న జరిగే సమావేశంలోనైనా వేతన ఒప్పందం కుదురుతుందని గని కార్మికులు ఆశతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 1.07.2021 నుంచి అమలు కావాల్సిన వేతన ఒప్పందం ఇప్పటికే దాదాపు రెండు సంవత్సరాలు ఆలస్యం అవుతుందని, ఇక ఎలాంటి జాప్యం లేకుండా వేతన ఒప్పందాన్ని వెంటనే ఖరారు చేయాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# చందుర్తిలో కుక్కల దాడి...

**- ఇద్దరికి గాయాలు**

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కుక్కలు దాడిచేయడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. మెడికల ప్రమీల, తిక్కల ప్రమీలకు గాయాలు కావడంతో చందుర్తి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. అలాగే గేదెపై కూడా దాడిచేయడంతో మృతువాతపడింది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది పిచ్చికుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా బాల నరసింహుని కళ్యాణం

*చిట్యాల, మే 5 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల శివారులో గల శ్రీ బాల నరసింహ



స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామి వారి తిరు కళ్యాణానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో జరిగిన కళ్యాణోత్స వం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, దేవాలయ చైర్మన్ బొర్రారెడ్డి, కౌన్సి లర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, గ్రంధాలయ చైర్మన్ దాసరి నరసింహ, అన్నప్రసాద దాతలు వాసా విద్యాసాగర్, జెయ్యారపు శివప్రసాద్, పొన్నం లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్, జిట్టా చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళిక

*నార్కట్‌పల్లి, మే 5 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్ ఆవరణలో నిర్మించాలని తలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి యుద్ధప్రాతిపదికన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నకిరేకల్ శాసన సభ్యులు ఆర్‌టిసి అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన క్యాంపుకార్యాలయంలో సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడుతూ వెంటనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి , డిపో మేనేజర్ , ఇంజనీర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను ఎదిరించాలి

*నూతనకల్ 05 ప్రభాతవార్త*



బాలికలు తమ పట్ల ఎదురవుతున్న వివక్షతలను ఎదిరించాలని ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమ్లా తండా ఆవాస ప్రాంతమైన తేజ తండాలో ఐసిడిఎస్, ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిషోర బాలికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో బాలికలకు ఇంటి వంట పనులు చేయించడం, బాలురను ఇంటి పనుల్లో సహాయం చేయనివ్వకుండా వివక్షతను చూపడం సరికాదని అన్నారు. మహిళలకు వేతనం లేని పనులను అధిక వేతనం ఉన్న పనుల్లో పురుషులు ఉన్నారని తెలిపారు. బాలికలు ధైర్యంగా వివక్షతను ఎదిరించి సమానత్వాన్ని సాధించాలని కోరారు. అంగనివాడి టీచర్ గుగులోత్ కమల మాట్లాడుతూ బాలికలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని లక్ష్య సాధనకు చదువులలో రాణించి ఎదగాలని బాల్య వివాహాలను, హింసలను ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్ సుజాత, కిషోర బాలికల ప్రతినిధులు రజిత, సుష్మా, రాజేశ్వరి, స్వప్న, నిహారిక, వినోద, సరిత, కీర్తన, పావని, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



*నూతనకల్ 05 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికను శుక్రవారం అసోసియేషన్ సభ్యులందరి సమక్షంలో నిర్వహించి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాస ఉప్పల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఉప్పుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా గోల్కొండ ఉప్పలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి అసోసియేషన్ సభ్యులతో ఎవరికి ఏలాంటి సమస్యలు వచ్చిన తమ వంతు సహాయ సహ కారాలు అందించడానికి అహర్నిషలు శ్రమిస్తామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కృష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి, గణేష్, రవి, మహేందర్, ముత్యం రెడ్డి, గంగారెడ్డి, ఉప్పలయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

**- జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య**

నేరడిగొండ, ప్రభాతవార్త:



రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య విత్తన, ఎరువులు, పురుగు మందుల విక్రయదారులకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విత్తన విక్రయదారులు చట్టానికి లోబడి విక్రయాలు చేయాలన్నారు. అతిక్రమించి రైతులను మోసం చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాల్లో బోర్డ్స్, రైతులకు రశీదులు సరిగ్గా ఇవ్వాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లైసెన్స్ షాప్‌లలో తీసుకొని రశీదు తీసుకోవాలన్నారు. రశీదు పంట కాలమయ్యేంత వరకు రైతుల దగ్గర భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు అధైర్యపడొద్దు అన్నారు. ఈకార్యక్రమంలో బోథ్ వ్యవసాయ సహాయ సంచాలకులు జి. శ్రీధర్‌స్వామి, మండల వ్యవసాయాధికారి భాస్కర్, నేరడిగొండ ఎస్సై సాయన్న, విత్తన విక్రయదారులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

జైనథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడానికి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా జైనథ్ మండలంలోని సాత్నాల గ్రామంలో శుక్రవారం గ్రామ సమీపంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ ఆధ్వర్యంలో 40 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ఆదేశాల మేరకు మండలంలోని మేడిగూడ, సాత్నాల ప్రాజెక్టుల సమీపంలో గల 40 ఎకరాల భూమిలో వ్యవసాయ కళాశాల



ఏర్పాటు చేయాలని అధికారులు, నాయకులు నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలను రెండు సంవత్సరాల లోపు కళాశాల భవనం, వసతి గృహం నిర్మించాలని ప్రభుత్వానికి ఆదేశాలు పంపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో రిజిస్టర్ సునీల్‌కుమార్, డీఎస్ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ శ్రీనివాస్, జైనథ్ ఎంపీటీసీల మండల సంఘం అధ్యక్షుడు దేవన్న, మాంగుర్ల ఎంపీటీసీ, వ్యవసాయ శాఖ అధికారులు మోహన్‌రెడ్డి, శివకుమార్, విజయ్‌కుమార్, వ్యవసాయ పరిశోధన సంస్థానం ఆదిలాబాద్ శాస్త్రవేత్తలు శ్రీధర్ చౌహాన్, కెవికె ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, మండల తహసీల్దార్ రాఘవేంద్రరావు, మండల సర్వేయర్ శివకుమార్, ఆర్ఐ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఎస్టీ హోదా సాధించే వరకు విశ్రమించకూడదు

**- రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

గత 22 సంవత్సరాలుగా ఎస్టీ హోదా కోసం పోరాడుతున్న మాలీ కులస్తులు పూర్తి స్థాయిలో ఎస్టీ హోదా లభించే వరకు విశ్రమించకూడదని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ మాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు బస్టాండ్ ప్రాంగణంలో పూలే దంపతుల చిత్రపటాలను ఆవిష్కరించారు. బరంపూర్ గ్రామ మహాజన్ గురునులే వినోద్ మాలీ సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగీరథ, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు ముదువు కేదారేశ్వర్‌రెడ్డి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, కోశాధికారి గురునులే సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ ప్రధాన్, నందు లేనగురే వివిధ కుల సంఘాల నేతలు గడుగు



శ్రీనివాస్, రమాకాంత్, మాలీ సంఘం కుల పెద్దలు గురునులే రమేష్, గురునూలే విలాష్, గురునులే గంగారాం, మారుతి పాల్గొన్నారు.

# మార్క్సిజమే సమాజాభివృద్ధికి మార్గం

**- సీపీఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 205వ జయంతి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రపంచ కార్మిక వర్గాన్ని, పెట్టుబడి దారి వ్యవస్థ చేస్తున్న దోపిడీ గుట్టను విప్పజెప్పిన మహనీయుడు కారల్ మార్క్స్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. కారల్ మార్క్స్ 205వ జయంతిని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 1818లో జర్మనీలో పుట్టిన మార్క్స్ నేడు ప్రపంచం గుర్తించదగినవాడుగా ఎదిగాడన్నారు. మార్క్స్ ఆశయాలను కార్మిక వర్గం ముందుకు తీసుకెళ్లాలని, ఆ విధానాలే కార్మిక వర్గం విముక్తికి మార్గం చూపగలవాని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు



బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొళ్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. గంగన్న, ఆర్. మంజుల, నాయకులు చిల్ల సుజాత పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి వెల్లడించాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన వైఖరి వెల్లడించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ భరోసా సభకు బీఎస్పీ అధినేత్రి మాయావతి వస్తున్నారన్నారు. 29 సంవత్సరాలుగా తెలుగు నేల మీద సామాజిక న్యాయ సూత్రమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగ ఉపకులాలు పోరాటం చేస్తున్నప్పుడు ఈ దేశంలోని అనేక రాజకీయ వామ పక్షాలు పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక న్యాయాన్ని కోరునే ప్రజాస్వా మ్యవాదులు వర్గీకరణ డిమాండ్‌ను ముక్తకంఠంలో ఏకీభవించి మద్దతు పలికారన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్లు పాలేపు గణేష్ మాదిగ, బరుకుంట సుభాష్ మాదిగ, ఆరెపల్లి గణేష్ మాదిగ, శ్రీను, చిట్టి రవి, చందు పాల్గొన్నారు.




# ఎస్సైకు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా పని చేసిన జి. అప్పారావు బదిలీలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో గల పోలీసు స్టేషన్‌కు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం హిందు వాహిని మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి మండలానికి విచ్చేసినందుకు సత్కరించి భరతమాత చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సాయిలింగి సర్పంచ్ తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి జంగాల రేవతి పోచన్న, హిందూ వాహిని మండల అధ్యక్షులు గజు టాక్రే, ఉపాధ్యక్షులు జంగం గణేష్‌రెడ్డిలు ఉన్నారు.

# లోన్ల కోసం రైతులు సంప్రదించాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సొసైటీ బ్యాంకులోని ఎల్టీ లోన్స్ గానీ, ఎస్ఏటి లోన్స్ గానీ కావాలి అనుకునే రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నోడ్యూ సర్టిఫికెట్, సివిల్ క్కోర్ తీసుకొని సంఘంలో సంప్రదించాలని పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్ శుక్రవారం తెలిపారు. అవసరమైన వారు తప్పకుండా సంప్రదించాలని కోరారు.

# విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరైన అనిల్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని ధన్యతండాలో లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ దుర్గాదేవి ఆలయ విగ్రమ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అనిల్ జాదవ్ హాజరయ్యారు. అంతకుముందు ఆలయానికి వచ్చిన అనిల్ జాదవ్‌కు శేఖర్ మహారాజ్ దేవస్థాన అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకు వస్తున్నారన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయాలను అభివృద్ధి చేసుకుంటున్నామని చెప్పారు. ఇదే క్రమంలో ముత్నూర్ తాండ ఆలయాలను పునః నిర్మించడం జరిగిందన్నారు. ఎత్తైన ప్రాంతంలో దేవాలయాల నిర్మాణం చేయడం వల్ల ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ధన్‌రాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని దేవాపూర్, పున్నగూడ శివారులోని గల పంటపొలాలను శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సందర్శించారు. నష్టపోయిన రైతులను ఆదుకునేలా చూస్తా మన్నారు. ఆయనతో పాటు తలమడుగు మండల వ్యవసాయాధికారి మహేందర్, రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# కన్నుల పండువగా వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

**- రథోత్సవ ఊరేగింపులో భారీగా పాల్గొన్న భక్తులు, ప్రజలు**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం వేణుగోపాలస్వామి కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా జరిగింది. కళ్యాణం అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా జరిగిన రథోత్సవ ఊరేగింపులో భక్తులు, ప్రజలు భారీగా హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వేణుగోపాలస్వామి కళ్యాణానికి హాజరైన ప్రజాప్రతినిధులు, నేతలు...**

గ్రామంలో స్వయంభూ వెలసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో మండల ఎంపీపీ పడగల మానస రాజు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేణుగోపాలరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, ప్రమీలలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆత్మకూరి రంగయ్య, ఉపసర్పంచ్ బాపురెడ్డి, యాదవ సంఘం గ్రామ అధ్యక్షుడు మందాటి తిరుపతి యాదవ్, జక్కుల శ్రీశైలం మందాటి మల్లయ్య, జూపల్లి శ్రీనివాస్, ఆత్మకూరి శ్రీనివాస్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- ఎంపీపీ బైరగోని లావణ్య**



**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అండగా ఉంటుందని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్‌గౌడ్ అన్నారు. గీత కార్మికులకు ప్రమాద భీమా కల్పించిన నేపథ్యంలో శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని విధంగా గీత కార్మికుల కోసం సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే గీత కార్మికులకు గీత భీమా, నీరా కేఫ్‌ను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా మంత్రి కేటిఆర్, శాసన సభ్యులు రమేష్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గీత కార్మికుల వృత్తి సాహసోపేతమైనదని ప్రమాదవశాత్తూ వారికి శాశ్వత వైకల్యం, మరణం సంభవించినప్పుడు వారికి రైతుభీమా మాదిరి గీత భీమాతో నష్టపరిహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో గీత భీమా పథకం తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా గీత కార్మికులు ఏ విధంగా మరణించినప్పటికీ వారికి నష్టపరిహారం అందేలా గీత భీమాను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ లక్ష్మీనారాయణగౌడ్, సంఘం నాయకులు కత్తి తిరుపతిగౌడ్, బొడిగె అనిల్, పులి దేవయ్య, గడ్డం సత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె

**- సంఘీభావం ప్రకటించిన నాయకులు**

**చందుర్తి, ప్రభాతవార్త :**



తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం యందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు నిరవదిక సమ్మె చేపట్టారు. శుక్రవారంతో సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. తమను రెగ్యూలర్ చేయడంతో పాటు నాలుగు సంవత్సరాల సర్వీస్‌ను కలపాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సందీప్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్, మాల మహానాడు మండల నాయకులు నీరటి శ్రీనివాస్, రమేష , గంధం ప్రదీప్, ప్రవీణ్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పిట్టల భూమేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. చిరు ఉద్యోగులతో తెలంగాణ ప్రభుత్వం చెలగాటం ఆడడం సరికాదన్నారు. ఈ సమ్మెలో రుద్రంగి, చందుర్తి మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న రాజన్న హుండీ లెక్కింపు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు ఈ నెల 9వ తేదీ మంగళవారం నాడు ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బందితో పాటు సేవా సమితి సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మంత్రి కేటిఆర్ నిధులు మంజూరు

**- కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు, యువకులు...**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మంత్రి కేటిఆర్ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు మంత్రి కేటిఆర్ చీర్లవంచ గ్రామ పర్యటనకు వచ్చిన నేపథ్యంలో సర్పంచ్ జక్కుల రవీందర్ యువతను దృష్టిలో పెట్టుకొని ఓపెన్ జిమ్ కావాలని మంత్రి కేటిఆర్‌ను కోరడంతో వెంటనే జిల్లా కలెక్టర్‌కు చెప్పి జిమ్ ఏర్పాటు కోసం ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ అడగగానే ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిన మంత్రి కేటిఆర్, కలెక్టర్‌కు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే దీనికి సహకరించిన ఎంపీపీ పడగల మానస రాజు, జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డిలకు గ్రామ ప్రజల తరపున యువత తరపున కృతజ్ఞథలు తెలిపారు.

## బీరప్ప ఆలయానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ రూరల్ మండలం నమిలిగుండుపల్లిలో రూ.12 లక్షలతో బీరప్ప ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రమేష్‌బాబు శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాస్తవానికి ఈ డబ్బుతో దేవాలయం పూర్తికాదని ఇంకా అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. గ్రామంలో దళితబంధుకు, డబుల్ బెడ్‌రూంలకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. వటె ్టంల వరకు మిగిలిన రోడ్డును పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## బూత్‌లెవల్ అధికారులతో తహసీల్దార్ సమీక్ష

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**



ఇల్లందకుంట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం తహసీల్దార్ టి.మాధవి ఓటరు లిస్ట్‌పై బూత్‌లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా చేర్పులు, మార్పులు, తొలగింపు లిస్టులు, 100 సంవత్సరాలపైబడిన వయసు ఉన్న వారిని గుర్తించి వారి వివరాలను సమర్పించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వరలక్ష్మీ, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

**కోనరావుపేట,ప్రభాతవార్త**



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆలయంలో ఆలయ అర్చకులు వేధ మంత్రోచ్ఛరణల మధ్య స్వామి కల్యాణ వైభోపేతంగా చేపట్టారు. కల్యాణం వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి సర్పంచ్ దంపతులు కేతిరెడ్డి అరుణ-జగన్‌రెడ్డిలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మొలకెత్తిన ధాన్యంతో రైతుల ఆందోళన

**కోనరావుపేట,ప్రభాతవార్త**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మొలకెత్తిన ధాన్యంతో రైతులు ఆందోళనకు దిగారు.శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యంతో అధికారులు కొనుగోలు చేయాలని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం కురిసిన ఆకాల వర్షాలతో కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యంకు తూకం వేయకపోవడంతో మొలకెత్తాయి. కాగా ఇప్పటికి వరి కొనుగోలు చేయకపోవడంతో రైతులు దిగాలు చెందారు.ఇప్పటికైనా తడిచిన ధాన్యంతో పాటు మొలకెత్తిన ధాన్యంను కూడా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువకులకు టోకరా

- ఒకరి నుండి లక్షా అరవై వేలు మరొకరి నుండి లక్ష వసూలు
- హరీష్‌చారి ఇంటి ఎదుట బాధితుల ఆందోళన





**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగ యువకులకు ఒక వ్యక్తి టోకరా ఇచ్చిన సంఘటన గంభీరావుపేట మండలంలో వెలుగు చూసింది. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఉద్యోగాల పేరిట మోసం చేసిన వ్యక్తి ఇంటి ముందు శుక్రవారం బాధితులు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే కొత్తపల్లి గ్రామానికి చెందిన హరీష్‌చారి అనే వ్యక్తి సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం వెంకటగిరి తాండాకు చెందిన బాబురావు కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రానికి చెందిన అభిలాష్ వద్ద నుండి హోటల్ మేనేజ్మెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని 1,60,000 వెంచర్లలో కారు అద్దెకు కల్పిస్తానని బాబురావు దగ్గర లక్ష రూపాయలు హరీష్‌చారి వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడం కారు అద్దెకు కల్పించకపోవడం ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో నిరసించిన బాధితులు మోసం చేసిన వ్యక్తి ఇంటి ఎదుట ఆందోళనకు దిగారు. రెండు సంవత్సరాలుగా ఉద్యోగం కల్పించకపోవడం చెల్లించిన డబ్బులు ఇవ్వకపోవడంతో విధిలేక వారి ఇంటి వద్దకు వచ్చినట్లు బాధితులు తెలిపారు. హరీష్‌చారి ఫోన్ స్విచ్ఆఫ్ చేసుకుని ఎంత వెతికినా దొరకడం లేదని బాధితులు వాపోయారు. ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే తమ పరిధి కాదని గాంధారి వెళ్ళమని చెప్పారని అక్కడికి వెళ్తే ఇక్కడికి వెళ్ళమని అక్కడి పోలీసులు చెబుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల పేరిట డబ్బులు దండుకొని మోసం చేసిన వ్యక్తి నుండి తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు పాటించాలి - ప్రతిరోజు అధికారులు పరిశీలించాలి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండల హబ్సిపూర్ గ్రామంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.హబ్సీపూర్ గ్రామంలో నుండి వైకుంఠదామం వరకు రూ.60 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం,రూ.19 లక్షల ఎఫ్‌డిఆర్ నిధులతో వాటర్ ట్యాంక్ నుండి డి 53 కెనాల్ వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి,గ్రామంలో రూ.3 లక్షలతో నిర్మించిన ఎస్సీ సంఘ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎల్లరెడ్డి,కౌన్సిలర్ ముస్కు నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎంపిటిసి లక్ష్మి,ఉప సర్పంచ్ రమేష్, మోహన్‌రెడ్డి, ఎంపిడివో రాజేశ్వరి, డిఈ మిలింద్,ఎఈ రాజమల్లయ్య, సర్పంచ్‌లు చెరుకు జాన్, మహేశ్వరరావు, అరుణ అంజన్న, సునీల్, మహేష్, గిద్దె శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో అలరించిన పోలీస్ కళాజాత ప్రదర్శన

- ఎస్సై సామల రాజేష్



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం రోజున సాయంత్రం సమయంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద చిగురుమామిడి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ కళాజాత సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. ప్రజలను సైబర్ నేరాల నుండి రక్షించబడటం, ఈవ్ టీజింగ్, రోడ్డు ప్రమాదాలు, నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్‌తో కలిగే నష్టాలు, ఫ్రాడ్ లోన్ ఆప్స్, మహిళా చట్టాల గురించిన వివిధ అంశాలపై కళా ప్రదర్శన జరిగినట్లు ఎస్సై సామల రాజేష్ తెలిపారు. ప్రజలను ఎల్లప్పుడు అప్రమత్తం చేయడమే పోలీస్ కళాజాత ప్రదర్శన ఉద్దేశ్యం అని, చట్టానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇంచార్జీ కాంతయ్య, పోలీస్ శాఖ కళాకారులు, హెడ్ కానిస్టేబుల్ పూదరి తిరుపతి, కానిస్టేబుల్ దూస రాజశేఖర్, అహ్మద్ పాషా, ఓదయ్య, శ్రీనివాస్, రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాల మేరకు
# రోడ్డు కాంట్రాక్టర్ పై ఎఫ్ఐఆర్ నమోదు

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం మడక గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గోశిక రాజేశం ఫిర్యాదు మేరకు ప్రముఖ గుత్తేదారు జిన్నా శ్రీనివాస్ రెడ్డి, అతని సూపర్‌వైజర్ సుల్తానాబాద్ న్యాయస్థానం ఆదేశానుసారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదయింది. వివరాలు ఇలా ఉన్నాయి. జెఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు రోడ్డు నిర్మాణం కోసం మడక గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 510 లోని చాకలికుంట నుండి గత సంవత్సరం డిసెంబర్ నెలలో దొంగతనంగా అక్రమంగా మట్టిని తరలించారని, ఇట్టి ప్రభుత్వ భూమిలో ఉపాధీ హామీ పథకంలో భాగంగా హరితహారం కార్యక్రమంలో నాటిన సుమారు 500 మొక్కలను నష్టపరిచారని దీనిపై ఎలాంటి నష్టపరిహారం సైతం గ్రామపంచాయతీకి చెల్లించనందున స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు గోశిక రాజేశం సుల్తానాబాద్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశానుసారం పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో సదరు సంస్థ యజమాని జిన్నా శ్రీనివాస్ రెడ్డి, సూపర్‌వైజర్ బుద్దే సత్యం పై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 430, 427, 379, ప్రజా ఆస్తుల ధ్వంసం, క్రిమినల్ ప్రోసీజర్ కోడ్ 156 (3) ల క్రింద ఎస్ఐ ఏ. మహేందర్ యాదవ్ కేసు నమోదు చేసి సంఖ్య 63/2023 ద్వారా ఎఫ్ఐఆర్ జారీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వార్డు సభ్యులు గోశిక రాజేశం మాట్లాడుతూ.... ప్రజా ఆస్తుల ధ్వంసాన్ని బాధ్యత గల పౌరుడిగా తాను సహించబోనని, విధ్వంసానికి పాల్పడిన వారిపై చట్ట ప్రకారంగా చర్యల కోసం న్యాయ స్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. ఒక మొక్కను మేసినందుకు పేద గొర్ల కాపరికి జరిమానా విధించిన గ్రామపంచాయతీ, బడా బాబులు ప్రజా ఆస్తుల ధ్వంసంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారంలో నాటిన 500 మొక్కలను నష్టపరిస్తే చర్యలు ఉండవా...? అని ప్రశ్నించారు. స్థానికంగా చర్యలు శూన్యం అయినందునే తాను న్యాయ స్థానాన్ని ఆశ్రయించానని, తప్పక విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.



# బిజెపి దర్నాలకు, నిరసనలకు భయపడం

- రాజకీయ లబ్ది కోసమే డ్రామాలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్
- కార్యాలయం ముందు బిజెపి, కాంగ్రెస్ నినాదాలు



**సిరిసిల్ల బ్యూరో, మే 05, ప్రభాతవార్త:** బిజెపి దర్నాలకు...నిరసనలకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బిజెపి నిరసనలు తెలుపుతుందని ప్రకటించడంతో ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడ పెద్దఎత్తున మోహరించారు. బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందుకు వచ్చేందుకు ప్రయత్నించడంతో బిజెపి, కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. ఇరు వర్గాలు నినాదాలు చేసుకుంటూ ఉండడంతో పోలీసులు చెదరగొట్టారు. అనంతరం కార్యాలయంలో అద్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి నాయకులు తమ కార్యాలయం ముందుకు వస్తే నెట్టివేస్తామని ఇదేక్కడి సంప్రదాయమని మండిపడ్డారు. మతాలకు, కులాలకు అతీతంగా మన ప్రాంతంలో అందరు కలిసి జీవనశైలిని కొనసాగిస్తారని రాజకీయాలతో ఇక్కడ లబ్ది పొందాలని బిజెపి చూస్తోందని ఆరోపించారు. పోలీస్‌లకు బిజెపి నిరసన గురించి తెలుపడం జరిగిందన్నారు. పోలీసులున్నప్పటికి పార్టీ కార్యాలయం వద్దకు రావడం పట్ల ప్రజాస్వామిక వాదులు ఆలోచించాలన్నారు. ప్రజాస్వామ్య పంథాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి నిరసన వ్యక్తం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి విదానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ కార్యాలయం వద్దకు వస్తే చూస్తు ఊరుకోమని ఆది శ్రీనివాస్ తీవ్రంగా హెచ్చరించారు. కర్నాటకలో ఏ సంస్థను నిషేదిస్తామని చెప్పలేదని తమ నాయకులు చెబుతున్న అక్కడ గెలువలేకపోతున్నామని తెలంగాణలో లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మతాల పేరిట విడదీసి అధికారమే లక్ష్యంగా పని చేయాలని బిజెపి వెళుతోందని దుయ్యబట్టారు. తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉండి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. పేదల ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పారని, డిజిల్, పెట్రోల్, గ్యాస్ సిలిండర్ల దరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. చివరకు చిన్నపిల్లలు తాగే పాలపై జిఎస్టీ విదించి ఏటా లక్షలాది రూపాయలను దండుకుంటున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్దతిలో పోరాడాలే తప్ప పార్టీ కార్యాలయాల వద్ద నిరసన తెలుపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ అద్యక్షుడు సంగీతం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షుడు ఆకునూరి బాల్‌రాజు, సూర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతగూడూర్ గ్రామ అభివృద్ధికి
# నా సహాయ, సహకారాలు ఎప్పుడు ఉంటాయి

- భారాస రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు



**వెల్గటూర్,ప్రభాతవార్త :** పాతగూడూర్ గ్రామ అభివృద్ధికి నా సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వెల్గటూర్ మాజీ ఎంపిపి,భారాస రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్(ఎండపల్లి) మండలం పాతగూడూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ స్థలం పరిశీలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఎస్ఆర్ శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా పోనుగోటి శ్రీనివాస్‌రావుకు గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్లతో,గజమాల వేసి ఘనస్వాగతం పలికారు.గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఎస్సీ కాలనీకి ర్యాలీగా వెళ్లారు.స్థల పరిశీలన అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని కులాలకు సమప్రధాన్యతనిస్తూ,కులాల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.అందులో భాగంగా ఎస్సీ,ఎస్టీ బిసి,మైనార్టీ సంఘ భవనాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న అంబ్కేదర్ భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కాకుండా నా సొంత డబ్బులు వెచ్చించి ఐన భవనాన్ని అన్ని అంగులతో నిర్మించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అతి త్వరలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఎస్ఆర్ చెప్పారు. అనంతరం ఎస్సీ కాలనీలో మాల కమ్యూనిటీ హాల్,కుమ్మరి కమ్యూనిటీ హాల్,మడేలయ్య గుడి నిధులులేక నిర్మాణ దశలో ఆగిపోయిన వాటిని పరిశీలించారు. జెడ్పిటిసి బి.సుధారామస్వామి,సర్పంచ్ కొంగల జగదీశ్వర్‌రెడ్డి,కొంగల చంద్రారెడ్డి, మధు,సతీష్‌కుమార్, సత్యం,సింహాచలం జగన్, చల్లూరి రామచంద్రంగౌడ్, శ్రీనివాస్,గెల్లు శేఖర్,కంది విష్ణు,అజిత్,జక్కుల రవి,కొప్పుల సురేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆత్మరక్షణ విద్య కరాటే తప్పనిసరి

- వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యతోపాటు ఆత్మరక్షణకై కరాటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నేర్చుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో ఒకొనావా మార్షల్ ఆర్ట్ అకాడమీ శిక్షకుడు మర్రిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి కరాటే శిక్షణ శిబిరాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జిల్లా యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి అధికారి డా.నరేష్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి సెలవులలో కరాటే శిక్షణ శిబిరం నిర్వహించడం చాలా శుభదాయకం అని,కరాటే ఆత్మరక్షణ కోసమే కాకుండా,శారీరక,మానసిక దృఢత్వానికి చాలా ఉపయోగదాయకం అన్నారు.కరాటేతో ఏకాగ్రత ఆత్మ విశ్వాసం పెరిగి చదువులో సైతం రాణించే అవకాశం ఉందని,ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని అమ్మాయిలు తప్పకుండ కరాటే నేర్చుకోవాలన్నారు.అదేవిధంగా బాల సదన్‌లో ఉండే అనాధ పిల్లలకు కరాటే కోచింగ్ అవకాశం కల్పించే విధంగా అధికారులు,కోచింగ్ అభ్యర్థులు చొరవ చూపాల్సిన అవసరం ఉందని దానికి నావంతు సహాయ,సహకారం ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.జిల్లా యువజన సర్వీసులు క్రీడల అభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో కరాటే శిక్షణ శిబిరాన్ని పట్టణ,పరిసర ప్రాంత విద్యార్థులు,యువత సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్,కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ పవన్,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు యంఎ ఆరీఫ్,కరాటే సీనియర్ మాస్టర్ ఎం లింగయ్య,అనంతుల కాంతారావు, కె.భూమేష్, టి.నరేష్, ఎ.సంతోష్, గొల్లపల్లి శృతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్థిక స్వేచ్ఛకల్పించటమే న్యూఇండియా పార్టీ లక్ష్యం

- రాష్ట్ర కన్వీనర్ తిరుపతి




**మంథని - ప్రభాతవార్త** ప్రజలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించటమే లక్ష్యంగా న్యూ ఇండియా పార్టీ పనిచేస్తుందని రాబోయేరోజుల్లో న్యూ ఇండియా పార్టీని అధికారంలోకి తీసుకవస్తే ప్రజలకు పూర్తిస్తాయిలో ఆర్థిక స్వేచ్ఛను కల్పించటం జరుగుతుందని రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బానేష్ అన్నారు. శుక్రవారం ఆర్థిక స్వేచ్ఛ విజయ సంకల్పయాత్రలో భాగంగా మంథనికి చేరుకున్న సందర్భంగా వారు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. న్యూఇండియా పార్టీ తలపెట్టిన నాలుగు పథకాల ద్వార దేశంలో, రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఫలాలు అందుతాయన్నారు. వీటిలో పౌరసత్వ బంధు దీనిద్వార ఆదార్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రరూ.5000 అ ందించటం, కుటుంబ బంధు దీనిద్వార ప్రతికుటుంబానికి రూ.12లక్షలు ఇచ్చి వారిని ఆదుకోవటం, గ్రామ బంధు దీనిద్వార ప్రతి గ్రామానికి ఏటా రూ.5కోట్ల కేటాయించి అభివృద్ధి చేయటం, వ్యవసాయ బంధు దీనిద్వార ఎకరానికి రూ.12వేలు ఇస్తు 5ఎకరాలకన్న తక్కువ ఉన్నవారికి భూమిలేనివారికి ఏడాదికి రూ.60వేలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంతవరకు పరిపాలించిన వారు ప్రజలకు ఆర్థికసే ్వచ్ఛను కల్పించలేదన్నారు. ప్రజలకు ఆర్థిక ఫలాలు అందించేవిధంగా న్యూఇండియా పార్టీ ముందుకు వస్తుందని రాబోయే రోజుల్లో తమ పార్టీఅధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తు బంగారు బాటగా ఉంటుందన్నారు. తెలంగాణ సాదనకోసం పోరాటం చేసిన ఉద్యమకారుల్ని ప్రభుత్వం విస్మరించిందని వారికి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు వేముల ఆశోక్, జనగామ లక్ష్మినారాయణ, కేంద్రకమిటీ సభ్యులు గంటా భవిత, గోపాల్, వెంకటరెడ్డి, నూనె రాజేశం, శంకర్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ చివరి భూములకు సాగునీరు అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త:** ఎస్సారెస్పీ చివరి భూములకు సాగునీరు అందించి రైతుల పంటలు కాపాడడం జరిగిందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట శివారులో డి 83 ఎస్సారెస్పీ కాలువ ఎం 22 ఆర్ మరమ్మతుల కోసం ప్రభుత్వం 10.47 లక్షలు మంజూరు చేయగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం కాల్వ మరమ్మతు పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 కు ముందు ఎస్ఆర్ఎస్‌పి చివరి కాలువ నీరు భూములకు అందగా వేసవికాలంలో పంట పొలాలన్నీ బీళ్లుగా ఉన్నాయి అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు పంటలకు చివరి భూములను సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడము అన్నారు. ఈ వేసవికాలంలో ఎస్సారెస్పీ నీరు సమృద్ధిగా ఉంది. ఈ వేసవికాలం పంట ప్రతి రైతుకు సమృద్ధిగా పండిందని అన్నారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో రైతులందరూ సుభిక్షంగా ఉన్నారని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. ఎస్ఆర్ఎస్‌పి కాల్వ పనులు త్వరలో పూర్తిచేయించి రాబోయే వర్షాకాలంలో ఈ కాలువ ద్వారా జాఫర్‌ఖాన్‌పేటతో పాటు ఇద్లాపూర్,పెద్దరాత్‌పల్లి,తదితర గ్రామాలకు ఎస్సారెస్పీ నీరు అన్ని పంటలు పూర్తిగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్‌పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్‌యాదవ్, ఇరిగేషన్ డిఈ రవికుమార్, ఏఈ శ్రవణ్,కూకట్ల నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుల్లకోట ఐకెపి కొనుగోలు సెంటర్‌ని
# సందర్శించిన ఎఎంసి చైర్మన్ పత్తిపాక

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం గుల్లకోట ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు,ఉమ్మడి వెల్గటూర్ మండలానికి చెందిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ నేడు గుల్లకోటలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,నిర్వాహకులను,ధాన్యం కొనుగోలు,దిగుమతి గురించి అడగగా,ధాన్యం,దిగుమతి జాప్యం అవుతుందని చెప్పగా,ధాన్యం దిగుమతి జాప్యంపై,పారా బాయిల్డ్ మిల్లర్లతో ఎఎంసి కార్యదర్శి హరికృష్ణను పంపి మాట్లాడి త్వరగా దించుకోవాలని సూచించారు.ఆ రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.మన ప్రభుత్వం,రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలియజేస్తూ,ఇంకా రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నా నాకు చెప్పండి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలకు పరిష్కారమయ్యే దాకా మీ ఉంటే ఉంటాం, ఇదీ రైతుల ప్రభుత్వం అని రైతులకు భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి,డైరెక్టర్ జల్లెల కనుకయ్య, పంచాయతీ కార్యదర్శి సుకుమార్,ఎఎంసి కార్యదర్శి హరికృష్ణ, ఎపియం చంద్రకళ, ఒరుపుల కుంటయ్య,దాసరి భీమయ్య, గరువందుల మల్లేషం, దాసరి రాజు, వనం వెంకటేషం, నిర్వాహకులు సిఎ లత, బుక్ కీపర్ సురేష్,సహాయకులు,హమాలీ బృందం, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడెమొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ దంపతులకు అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించిన అనంతరం పర్యవేక్షకులు అల్లి శంకర్, శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయాలి



**కోరుట్ల, ప్రభాతవార్త:** మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జీఓను అమలు చేసి కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన సచివాలయం ప్రారంభం తర్వాత మీడియాతో మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగంలో పనిచేసే కాంట్రాక్ట్ లేబర్‌ను క్రమబద్ధీకరిస్తూ మున్సిపల్ రంగంలో కార్మికులను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు కేవలం రూ.వెయ్యి వేతనం పెంచుతున్నట్లు ప్రకటించడం సబబు కాదని, వారికి కనీస వేతనం రూ. 20వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ నియామకం:** పట్టణంలోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో అధ్యక్షునిగా చిట్యాల రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా పుప్పాల నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా మోర్తాడ్ నరేష్, కోశాధికారిగా గుట్ల సాయికుమార్, కార్యవర్గ సభ్యులుగా కనకలక్ష్మీ, సుగుణ, సాయిలు, గంగారాం, చంద్రప్రకాశ్, రాజయ్య, రమేష్, గంగు, ముజీబ్, అరవింద్, అంజయ్య, నర్సయ్యలు ఎన్నికయ్యారు.

# ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్‌టెస్ట్ 2023ను నిర్వహించడం సంతోషకరం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఫిజకల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023 సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్‌టెస్ట్ 2023 చైర్మన్, శాతావాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఆచార్య మల్లేష్ సంకసాల అధ్యక్షత వహించారు. కన్వీనర్ ఆచార్య రాజేష్‌కుమార్, విశ్వవిద్యాలయ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య జె.ప్రభాకర్‌రావు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ముందుగా జరిగిన ఈ సన్నాహక సమావేశంలో ఎంపిక చేసి ప్రభుత్వ, ప్రవేట్ డిగ్రీ, పిజీ కళాశాలల ఫిజకల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఉపకులపతి ఆచార్య మల్లేష్ మాట్లాడుతూ.. ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023ను ఈ సంవత్సరం ప్రథమంగా శాతవాహన విశ్వవిద్యాలయానికి నిర్వహించవలసిరావడం సంతోషకరమని, విశ్వవిద్యాలయం ఆవిర్భావం నుండి ఇంత వరకు ఎలాంటి ఎంట్రెన్స్ పరీక్షలను తెలంగాణ ఉన్నత విద్యామండలి అప్పగించలేదని, నా యొక్క పట్లుదల, చొరవ వల్లనే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈ సంవత్సరం నిర్వహించడానికి శాతవాహన విశ్వవిద్యాలయానికి అనుమతి లభించిందని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023 కొరకు దరఖాస్తు చేసుకొనుటకు దరఖాస్తు చివరి తేదీని మే 16 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023 భౌతిక పరీక్షల విభాగానికి హాజరయ్యే విద్యార్థులకు సకల సౌకర్యాలను, ఏర్పాట్లను చేసినట్లు, విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023లో పాల్గొని భవితవ్యాలను ఆశాజనకంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023 కోఆర్డినేటర్ డాక్టర్ వన్నాల రమేష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్, విశ్వవిద్యాలయ పరిధిలోని ఎంపిక చేయబడిన ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ పూర్ణిమ జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండల అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి విచ్చేసి గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేసి 2567 బుద్ధుని జయంతోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గౌతమ బుద్ధుడు వేదానికైనా, జాతికైనా, పౌరోహిత్యానికైనా, ఆచారానికైనా తలవంచని వారని, సత్యాన్వేషణలో నిబ్బరం, దిట్టతను ఉంచుకుని సర్వప్రాణులపైన ప్రేమ, కరుణ కురిపించిన ఉన్నతమైన వ్యక్తి గౌతమ బుద్ధుడు అని అన్నారు. ఆయన బోధనలో భాగంగా బుద్ధం శరణం గచ్చామి, సంఘం శరణం గచ్చామి అని బోధిస్తూ ప్రపంచానికి శాంతి మయుడిగా పేరొందారని అన్నారు. అంతేకాకుండా బోధించు, పోరాడు, సమీకరించు అనే నానుడితో ఎంతో మంది జీవితాల్లో ఆయన బోధనలు పట్ల ప్రభావితమై సన్మార్గ మార్గంలో నడవడానికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఒక వ్యక్తి మంచి జీవితం గడవడానికి బుద్ధుని ప్రవచనాలు ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరు బుద్ధుని మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, ఎంపిటిసి కవ్వంపల్లి పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కోయడ మురళి, మండల గౌరవ అధ్యక్షులు బొర్రా రవన్న, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి నంద కిషోర్, తూర్పాటి అజయ్, రోడ్డ రమేష్, కోశాధికారి గాజా సాగర్, నాయకులు ఆసోద శ్రీనివాస్, సంపత్, కార్యవర్గ సభ్యులు అశోక్, తిరుపతి, రామకృష్ణ కాలనీ, బాలయ్యపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కిన్నెర అంజి, గోదారి సంతోష్, మేకల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యం



చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తి మండలంలో శుక్రవారం కురిసిన వర్షానికి వరిధాన్యం తడిసి ముద్దయింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆరబెట్టగా శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురవడంతో ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు హడావుడిగా ధాన్యాన్ని కుప్పలుగా పోసి కవర్లు వేశారు. ఏది ఏమైనా అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచుతున్నాయి.

## విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలి



మల్యాల, ప్రభాత వార్త: వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలని మల్యాల విద్యుత్ ఉప కేంద్రం ఏఈ కొమ్ము కమలేశ్వర్ కోరారు. శుక్రవారం మల్యాల మండలం ముత్యంపేట తక్కలపల్లి గ్రామాలలో విద్యుత్ భద్రత పొదుపు వారోత్సవాల సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తెగిపడిపోయిన విద్యుత్ వైర్లను, స్తంభాలను తాకరాదని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. అంతేకాకుండా విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ భద్రత వారోత్సవాల కరపత్రికలు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ కుమారస్వామి, ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష పరులతో అంజన్న కొండగిరి ప్రదక్షిణలు



మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా శుక్రవారం హనుమాన్ దీక్షపరులు, భక్తులు ఆధ్వర్యంలో కొండగిరి ప్రదక్షిణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సకల ఔషధాలకు నిలయమై భక్తులకు అనేక దురాలవాట్ల నుండి రక్షిస్తూ అంజనాద్రి కొండలుగా పిలవబడుతున్న కొండగట్టు కొండల గిరి ప్రదక్షణ కార్యక్రమానికి అధ్యాత్మికవేత్త నరసింహ రావు, సురేష్, ఆత్మరావులు కొండ కింద శ్రీ స్వామివారి విగ్రహం వద్ద పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుండి నాచుపల్లి కమాన్, దొంగలమర్రి, జేఎన్‌టీయు, డబ్బు తిమ్మాయపల్లి, రామ్ సాగర్, మద్దుట్ల, నూకపల్లి, రామన్నపేట, మల్యాల ఎక్స్‌రోడ్ నుండి తిరిగి కొండగట్టు కు పాదయాత్ర ద్వారా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. సుమారు 500 మంది దీక్ష స్వాములతో జై హనుమాన్.... జై శ్రీరామ్ నామస్మరణతో గిరి ప్రదక్షిణ నిర్వహించారు.

## ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రి యజమానులకు నోటీసులు జారీ

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రి యజమానులకు శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. మెడికో లీగల్ కేసులో తప్పనిసరిగా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఒకవేళ ఇవ్వని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. –

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఈటల



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో జక్కు సంపత్ కుమారుని వివాహం జరగగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నాగార్జున డైరీ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు కుమార్తె వివాహానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**– బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు ఖండించిన ఎమ్మెల్యే ఈటల..**

కేటీఆర్ పర్యటన సందర్భంగా ఎక్కడో హుస్నాబాద్, హన్మకొండలో పర్యటిస్తే హుజురాబాద్‌లో బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. హుజురాబాద్‌లో అరెస్టులు చేయడం ఏంటి....?? పోలీసు రాజ్యం నడిపిస్తున్నారా...??? అంత భయం ఎందుకు...?? పోలీస్ బూట్ల చప్పుళ్ళ వహారాలో పర్యటిస్తున్న మీరు ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు. నియంతల్లా వ్యవహరిస్తున్నారని, తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. అరెస్టు చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. తదనంతరం హనుమాన్ స్వాములకు నిత్య భిక్ష కార్యక్రమంలో ఆరెల్లి అరుణ శ్రీనివాస్ దంపతులు, స్వామి శెట్టి అఖిలాండం – రాజేందర్ దంపతులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ రంగనాథ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామంలో అష్టమ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ గోదారంగస్వామి కళ్యాణ మహోత్సవం, విశ్వజన ఆరాధన, పూలవంత హోమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వొంటెల శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీరంగా రెడ్డి, మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త: అనారోగ్యానికి గురైనా బాల్య మిత్రునికి తోటి బాల్యమిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్‌కి చెందిన సీర్ల దేవేందర్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా అతనికి గుండెకు సంబంధించిన ఆపరేషన్ స్టంట్ వేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన మిత్రునికి తనతో పాటు పదవ తరగతి చదివిన బాల్యమిత్రులు గోపు తిరుపతి, సమ్మెట రమేష్, వజ్ర విక్రమ్, గన్ను సతీష్, కడెం సంపత్ లు తోటి మిత్రుడు అనారోగ్యానికి గురి అయిన విషయం తెలుసుకున్న వెంటనే చికిత్స నిమిత్తమై 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి చేయూతనందించారు.

# బిపి మండల్ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయండి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మహనీయుల చరిత్ర తెలియక పోవటంతో చాలామంది వెనుకబడిపోతున్నారని దీనితో మంథని నియోజకవర్గ కేవలం కొంతమంది చేతుల్లోనే ఉందని బిసిలు చైతన్యవంతులు కావటానికి కారణమైన బిపి మండల్ విగ్రహాన్ని ఈనెల 16మంథనిలో అవిష్కరించబోతున్నామని ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభను నియోజకవర్గం ప్రజలు విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు కోరారు. శుక్రవారం పట్టణంలోని రాజగృహలో బిపి మండల్ విగ్రహావిష్కరన పోస్టర్‌ను ఆయన అవిష్కరించారు. బిసి,ఎస్సీ,ఎస్టీలకు మహనీయుల చరిత్రను తెలిపే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామన్నారు. రాష్ట్రంలో బిపి మండల్ తొలి విగ్రహాన్ని మంథనిలో నెలకొల్పుతున్నామనని ఆయన తెలిపారు. సమాజం వెలుగులోకి రానన్ని రోజులు ఒకే కుటుంబ పాలనలో ఉందన్నారు. దీనినుండి విముక్తి పొందటానికి తమవంతుగా కృషిచేస్తామన్నారు. ఈ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసే సభను విజయవంతం చేయాలని ఈ సభకు మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, ఎంపీ వెంకటేశ్‌నేత,బిపి మండల్ మనుమడు సూరజ్ మండల్ తదితరులు పాల్గొంటారని ఈ కార్య క్రమాన్ని అందరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,బిఆర్ఎస్ నాయకులు జక్కు రాకేశ్, శంకర్‌లాల్, ఆకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన టి.హర్షిత్‌ను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



కోరుకొండ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థి టి.హర్షిత్‌ను శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందించారు. ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న టి.హర్షిత్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసి ఆలిండియా స్థాయిలో 199వ ర్యాంక్ సాధించి, కోరుకొండలోని సైనిక్ స్కూల్‌లో సీటు సాధించడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచి సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన టి.హర్షిత్‌ను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ సత్కరించారు. భిష్యత్‌లో మంచిగా చదివి విజయాలు సాధించి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, టి.హర్షిత్ తల్లి ఎంపిపిపిఎస్ బొమ్మారెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.సరిత, తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు సురేందర్ తదితరులున్నారు.

## జిడికె 11వ గనిని తనిఖీ చేసిన డిడిఎంఎస్ ఎలక్ట్రికల్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ గౌరవ్ లడ్డా శుక్రవారం తనిఖీ చేశారు. ముందు గని ఏజంట్ కార్యాలయంలో ఎల్‌హెచ్‌డి సెక్షన్ ప్యానెల్, గని ప్లాన్‌లను పరిశీలించారు. తదనంతరం ఎల్‌హెచ్‌డి సెక్షన్‌లోని కన్వేయర్ ఓ స్పీడ్ స్విచ్‌ను, ఎలక్ట్రికల్ సంబంధించి తనిఖీలు చేసి, రక్షణ నిమిత్తం తీసుకోవాల్సి న చర్యలపై తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో గని ఏజంట్ శ్రీనివాస్, గని మెనేజర్ ఎ.నెహ్రూ, గ్రూప్ ఇంజనీర్ బి.రాందాస్, సేఫ్టీ ఆఫీసర్ బి.మల్లేశం, ఫిట్ ఇంజనీర్ ఎం.రాజబాబు, ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్ బి.హరీష్, వెంటిలేషన్ ఆఫీసర్ ఎస్‌కె.వసీం అక్రమ్, గని వర్క్స్ మెన్ ఇన్‌స్పెక్టర్, ఇతర అధికారులున్నారు.

## బహిరంగ సభలో మాట్లాడేందుకు సమయం కేటాయించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 8న గోదావరిఖని లో జరుగ నున్న రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మం త్రి కెటిఆర్ బహి రంగ సభ లో వైఎ స్సా ఆర్ టిపి తరుపున తనకు మాట్లా డేందుకు సమ యం కేటాయిం చాలని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను పార్టీ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిమ్మిబాబు కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని సమర్పించారు. రామగుండం ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సైతం పార్టీలకు అతీతంగా పలు సూచనలను పరిగణలోకి తీసుకొని రామగుండం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మంథనిలో భారీ వర్షం

**- తడిసి ముద్దయిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం నిల్వలు**

మంథని - ప్రభాతవార్త



ఆకాల వర్షంతో అన్నదాత అనేక అగచాట్లకు గురౌతున్నాడు. ప్రకృతి పగబట్టినట్లుగా ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. పగలంతా ఎండగా ఉండి సాయంత్రం కాగానే ఈదురు గాలులతో భారీ వర్షం కురుస్తుంది. శుక్రవారం మద్యాహ్నం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకుని దాదాపు గంట సేపు భారీవర్షం కురియటంతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వడ్లు పూర్తిగా తడిసి ముద్దయిపోవటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రతిరోజు రాత్రి లేద పగలు వర్షం కురియటంతో ఆరబెట్టిన వరిధాన్యం తడిసిపోయి రంగుమారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు కొనగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన వరికుప్పలు వరదనీటిలో కొట్టుకపోతున్నాయని దీనితో పండించిన పంట నీటిపాలు అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల్లో నిల్వఉన్న దాన్యాన్ని, తడిసిన ధాన్యాన్ని వెంటదివెంట కొనుగోలు చేయకపోవటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మాయిచ్చర్ కోసం సిబ్బంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటంతో అవి వర్షానికి మరింత తడిసి పోయి రంగుమారిపోతుంది. శుక్రవారం నాటి వర్షానికి మంథని పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలోని దాదాపు 20 వరిధాన్య కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిముద్దయింది. ఇప్పటికైన అధికారులు వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రానున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని వేడుకుంటూ రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు గోదావరిఖనిలోని హనుమాన్ దేవాలయాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో 11 టెంకాయలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టపల్లి మహేందర్, డివిజన్ బిసి సెల్ అధ్యక్షులు పెంచాల సమ్మయ్య తదితరులున్నారు.






## ప్రస్తుత కెజిబివి నుంచి ఇతర కెజిబివిలకు మార్పు కోరువారు తమ అభ్యర్థలను మే 9లోగా సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రస్తుత కెజిబివి నుంచి ఇతర కేజీబీవిలకు మార్పు కోరు వారు తమ అభ్యర్థనలను ఆన్‌లైన్ ద్వారా మే 9లోగా సమర్పించాలని జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో తాత్కాలికంగా కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, పిజిసి ఆర్టీలు, సిఆర్‌టిలు, ఎఎన్‌ఎంలు, అకౌంటెంట్లు, పిఈటీలు, ప్రస్తుతం ఉన్న కేజీబివి నుంచి ఇతర కేజీబివిలకు మార్పును కోరువారు తమ అభ్యర్థులను సమగ్ర శిక్ష వెబ్‌సైట్‌లో ఈ నెల తొమ్మిదిలోగా సమర్పించాలని, ఈ ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారా నిర్వహించనున్నట్లు, సమగ్ర వివరాలు, సూచనలు, మార్గదర్శకాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

## వకీలుపల్లి గని బొగ్గు ఉత్పత్తిపై జిఎం సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గని బొగ్గు ఉత్పత్తిపై ఏరియా జిఎం ఎ.మనోహార్ శుక్రవారం సమీక్షించారు. ముందుగా గని పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించారు. 3వ సీమ్ టాప్ సెక్షన్‌లో, 4వ సీమ్‌లో నడుస్తున్న ఎల్‌హెచ్‌డి డిస్ట్రిక్ట్, కంటిన్యూస్ మైనర్ ఉత్పత్తిపై అధికారులతోసమీక్షించారు. ప్రస్తుతం నడుస్తున్న సిఎంపి డిస్ట్రిక్ట్‌లో పని స్థలాలు, బొగ్గు నిల్వలు అయినపోయిన దృష్ట్యా సిఎంపి, ఎల్‌హెచ్‌డి యంత్రాల పని స్థలాల కోసం కొత్త డిస్ట్రిక్ట్‌ల అనుమతి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ సూత్రాలు పాటిస్తూ గనిలో ఒక చిన్న ప్రమాదం కూడా జరుగకుండా బొగ్గు ఉత్పత్తి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని జిఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వారి వెంట గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్, గని మెనేజర్ రవి కిరణ్, సర్వే ఆఫీసర్ అప్సర్ పాషా, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

## భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిని పెంచాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ల సూచనలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో భూగర్భ గనుల నుంచి మరింత బొగ్గు ఉత్పత్తిని పెంచా లని సంస్థ డైరెక్టర్ ఆపరే షన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం వారు భూగర్భ భగనుల్లో బొగ్గు ఉత్పత్తి పెరుగుదలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ నుంచి పాల్గొన్నారు. అన్ని భూగర్భ గనులలో బొగ్గు ఉత్పత్తి వివరాలు, పని స్థలాలు, యంత్రాల పని తీరు, పని స్థలాల అనుమతులు, భూగర్భ గనుల్లో ఉత్పత్తి పెరుగుదలకు తీసుకోవాల్సి న చర్యలు తదితర విషయాలను చర్చించి రాబోయే రోజుల్లో భూగర్భ గనుల్లో ఎల్‌హెచ్, ఎస్‌డిఎల్, కంటిన్యూస్ మైనర్ యంత్రాల పనిని మెరుగు పరుచుకొని ఉత్పత్తి పెంచే విధంగా నిర్దష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని డైరెక్టర్లు సూచించారు. వకీలుపల్లి గనిలో ఏప్రిల్ మాసంలో గనికి కేటాయించిన 28,400 టన్నులకు గాను 47,016 టన్నులతో 166శాతంతో బొగ్గు ఉత్పత్తి ని సాధించడం జరిగిందని, ఉత్పత్తిని పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా డైరెక్టర్లకు జిఎం తెలిపారు. సమావేశంలో గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రూప్ ఇంజనీర్‌చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ప్రజా తిరుగుబాటుతో దిగి వచ్చిన పాలకులు

**గ్రామ నడిబొడ్డుననే మండల కార్యాలయాలు**
**గ్రామసభలో తీర్మానం చేసిన ప్రజాప్రతినిధులు,నాయకులు**
**విజయం పరంపరలో బుగ్గారం గ్రామస్తులు**

**బుగ్గారం,ప్రభాతవార్త :** నూతన మండలంగా ఏర్పడ్డ బుగ్గారంలో మండల కార్యాలయాల స్థల సేకరణ పట్ల జరిగిన రభసలో ప్రజా తిరుగుబాటుతో పాలకులు దిగివచ్చారు.శుక్రవారం బుగ్గారం గ్రామ పంచాయతీ ఆవరణలో అత్యవసర గ్రామసభ ఏర్పాటు చేసి పలు తీర్మాణాలు చేశారు.గ్రామ సర్పంచ్ మూల సుమలత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ నడిబొడ్డున గల స్థలంలో మండల కార్యాలయాలు నిర్మించి, తగిన విధంగా రోడ్లు వెడల్పు చేయాలని తీర్మాణం చేశారు. గతంలో పోలీస్ స్టేషన్ నిర్మించాలని, బలిదేవర బోరుకు గల 16.35 ఎకరాల ప్రభుత్వ భూమి,సర్వేనెం.704లో గల 70 ఎకరాల ప్రభుత్వ భూములను చదును చేయించి భవిష్యత్ కార్యాలయాల నిర్మాణాలకు,ఇతర ప్రజా అవసరాల కోసం,విద్య,వైద్యం భవనాల కోసం ఉపయోగించాలని తీర్మాణం చేశారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ,వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్‌రావు, వార్డు సభ్యులు నక్క జితేందర్, పొన్నం శంకర్,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి,విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్,పెద్దనవేని శంకర్,గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం సత్తయ్య,మాజీ అధ్యక్షులు దసర్తి పూర్ణచందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్,మాజీ వార్డు సభ్యులు వీరమల్ల సందీప్,బిజెపి నాయకులు సుంకం ప్రశాంత్,కప్పల మల్లేష్,సాన తిరుపతి,మాజీ సర్పంచ్ కేతి లచ్చయ్య,మాజీ ఎంపిటిసి నగునూరి చిన్నరామగౌడ్,కుల సంఘాల ప్రతినిధులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేట,కోనాపూర్ గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సుధీర్‌కుమార్ శుక్రవారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమనిబంధనలను అనుసరించి వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు.అలాగే తూకం వేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలన్నారు.కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు.17 శాతం లోపు తేమ శాతం ఉన్నదాన్ని సెంటర్‌కు తీసుకువచ్చి సెంటర్ నందు విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మల్లేషం,మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,ఎపిఎం దేవరాజ్,సిసి శ్రీనివాస్,వీరకుమార్,కొనుగోలు కమిటీ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## పూడూర్‌లో ప్రైవేటు ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామంలో మొగిలిపాలెం రమేష్ నూతన ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసుకోగా శుక్రవారం రోజున చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ రిబ్బన్ కట్ చేసి దేవుని చిత్రపటం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.వారి వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగారావు,బండ రవీంధర్‌రెడ్డి,పోలు రాజేందర్,వైస్ ప్రెసిడెంట్ పర్వతపల్లి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేంధర్‌రెడ్డి,భారాస పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,రైతు బంధు సమితి మండల అధ్యక్షులు అంకం రాజేశం,వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో గెలవడానికి స్వార్ధ రాజకీయాల కోసం భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ ప్రకటించిందంటూ దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముందు హనుమాన్ చాలీసా పఠనం చేయాలని రాష్ట్ర బిజెపి పార్టీ నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో తంగళపల్లి మండల బిజెపి నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్థానిక స్టేషన్‌కు తరలించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో మండల బీజేపీ మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, గజబీంకార్ సంతోష్‌లు ఉన్నారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బిజెపి నేతలు తీవ్రంగా ఖండించారు.

## వేతనాలు పెంచాలని వీవోల నేటి నుండి సమ్మె



**చందుర్తి, ప్రభాతవార్త :** వేతనాలు పెంచాలని కోరుతూ వీవోలు శనివారం నుండి సమ్మెబాట పట్టనున్నారు. 3900 వేతనంతో పూట గడవడం కష్టంగా మారిందని తమ వేతనాలను 26 వేలకు పెంచాలని వీవోఏల సంఘం అధ్యక్షురాలు స్వరూప, కార్యదర్శి వినోద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నుండి విధులను బహిష్కరించి వేతనాలను పెంచే వరకు సమెమ కొనసాగిస్తామని హెచ్చరించారు. సమ్మెకు అనుమతి ఇవ్వాలని ఎస్ఐ రమేష్, తహసీల్దార్ మజీద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యురాలు మమత, పద్మ, రజిత, అజీదా, గంగ, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లిలో కంటి వెలుగు ప్రారంభం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. కంటి వెలుగు సమస్యతో బాధపడుతున్న ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, వైద్య సిబ్బంది నాగరాజు, వజ్ర, నందిని, వసంత, రమణ, జ్యోతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి

- వైసీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము
- శాంతియుత నిరవధిక సమ్మెకు వైసీపీ మద్దతు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** గత ఎనిమిది రోజులుగా తంగళపల్లి మండల కేంద్రంలో శాంతియుత నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని పేర్కొన్నారు. కార్యదర్శుల సమ్మెకు వైసీపీ అండగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.


## భజరంగ్‌దళ్ నల్ల మాస్కులతో నిరసన



**వేములవాడ, ప్రభాతవార్త :** కర్ణాటకలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ భజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ వేములవాడ పట్టణ భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు నాగుల రాములుగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల మాస్కులతో నిరసన తెలిపారు. భరంగ్‌దళ్ రాజకీయ పార్టీ కాదని కేవలం హిందూమత రక్షన కోసం ఏర్పడిన ఒక సంస్థ అన్నారు. ఇలాంటి ఒక సంస్థను బ్యాన్ చేస్తామని అనడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కేవలం మైనార్టీల ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నీచమైన ఆలోచనలు చేస్తుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సరిపల్లి రాకేష్, బుర్ర తేజుగౌడ్, మంత సందీప్, దేవరకొండ వంశీ, సన్నీ, వంశీ, కౌశిక్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి గరుడసేవా మహోత్సవం

### - గరుడ సేవలో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి గరుడ సేవా మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయం నుండి బయలు దేరిన స్వామివారిని గరుడ సేవపై పురవీధుల గుండా ఊరేగించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదిరోజు స్వామివారిని గరుడ సేవపై భక్తుల దర్శనాంం ఊరేగింపు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారి గరుడ సేవ మహోత్సవంలో పాల్గొని మంగళహారతులు కట్న కానుకలు సమర్పించారు. గరుడ సేవా మహోత్సవంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఎంపీపీ వంగ కరుణ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సి ఒహారెడ్డిలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం స్వామివారి రథోత్సవం జరగనుంది. రథోత్సవం పురస్కరించుకొని గ్రామంలో జాతర సందడి నెలకొంది. రథోత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# యువతి అదృశ్యం



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రాచర్ల జ్యోతి అను యువతి అదృశ్యమైనట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రాచర్ల తిరుపతి రెండు నెలల క్రితం బొంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన చామనపల్లి జ్యోతితో వివాహం జరిగింది. గత నెల 27న సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి తన భార్య ఇంటివద్ద లేదని ఎంత వెతికినా ఆచూకీ దొరకడం లేదని తిరుపతి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గల్ఫ్‌లో వలస జీవి మృతి

### - మంత్రి కేటీఆర్ చొరవతో స్వదేశానికి మృతదేహం రాక

### - కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వలస వెళ్లిన వ్యక్తి గుండెపోటుతో మృతిచెందగా మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన జనగామ పర్శరాములు గత కొన్ని సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం ఇరాక్ దేశం వలస వెళ్లాడు. అక్కడ గుండెపోటుతో గత పదిరోజుల క్రితం మృతిచెండగా ఇట్టి విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి కేటిఆర్ స్పందించి ఇరాక్ ప్రభుత్వంతో మాట్లాడి పర్శరాములు మృతదేహం స్వగ్రామానికి వచ్చే ఏర్పాట్లు చేయించారు. దీంతో శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ సందర్భంగా పర్శరాములు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని మంత్రి కేటీఆర్ ధైర్యం కల్పించారు.

## ప్రమాదవశాత్తూ పెంకుటిల్లు దగ్ధం



**చందుర్తి, ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని నారవేని గంగారాం అనే వ్యక్తికి చెందిన పెంకుటిల్లు ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని శుక్రవారం మధ్యాహ్నాం పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారవేణి గంగారాం ఇంట్లో రాచర్ల రాధ అనే మహిళ అద్దెకు ఉంటున్నారు. షాట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగడంతో చుట్టుపక్కలు వారు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పివేశారన్నారు. ప్రమాదంలో ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు పూర్తిగా దగ్దం అయ్యాయని, సుమారు ఐదు లక్షల రూపాయల ఆస్తినష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు భోరున విలపించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని నాయకులు, గ్రామస్తులు అధికారులు కోరారు.

## రాజకీయాల కోసం హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం..

### - బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ



**వేములవాడ, ప్రభాతవార్త :** రాజకీయాల కోసం హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఓట్లకోసం కర్ణాటకలో భజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామనడం పట్ల నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు హనుమాన్ ఛాలీసా చదవాలని నిర్ణయించిన నేపథ్యంలో జిల్లా బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఇందులో భాగంగా వేములవాడలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణను పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల కోసం అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ చేసే ప్రయత్నాలు సరికాదన్నారు.

## అంగరంగ వైభవంగా ధనలక్ష్మి ధన్వంతరి కళ్యాణం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** స్థానిక చింతకుంట చెరువు సమీపంలో పట్టణానికి నైరుతి భాగంలో 108 స్తంభాలతో,ఎంతో అద్భుతంగా నిర్మింపబడిన సూర్యనారాయణ ధనలక్ష్మి సహిత,శ్రీ ధన్వంతరి దేవాలయం పంచమ వార్షికోత్సవం సందర్బంగా శుక్రవారం మూడవ రోజు ధన్వంతరీ,ధనలక్ష్మి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నదానంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న,పాత్తేపు శంకర్,గట్టు రాజేంధర్,తౌటు రాంచంద్రం,కొయ్యడ రమేష్,ఆకోస రాజు,ఎన్నాకుల ప్రభాకర్,ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు,విష్ణు,ఫని మాదవ్ పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే రసమయి,సుడా చైర్మన్ జివిఆర్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని చెంజర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తిప్పారపు శ్రీనివాస్ కూతురు వివాహం గురువారం జరిగింది. వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు గడ్డి గణేష్, ఎండి.గౌస్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, రైమత్‌హాలీ తదితరులు పాల్గొన్నారు.

## శకరోత్సవం ప్రారంభించిన జివిఆర్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి, జాతర మహోత్సవాలలో భాగంగా గురువారం శకరోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గత కొన్ని ఏళ్లుగా అనవాయితీగా మానకొండూర్ చెందిన గూడూరు వీర రామకృష్ణారావు ఇంటినుండి మొదటి శకరోత్సవం బయలుదేరగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ప్రత్యేక పూజచేసి, కొబ్బరికాయ కొట్టి శకరోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని జివిఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ నెల్లి మురళి, ఎంపీటీసీ పిట్టల కవితమధు, గ్రామప్రజలు పోలే నాగరాజు, నెల్లి రాములు, సీతాల రాము, శేఖర్, భాషవేణి కొమురయ్య, సీతాల గణేష్, బీరయ్యలు పాల్గొన్నారు.

## మానకొండూర్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ భద్రతా వారోత్సవాలలో భాగంగా గురువారం విద్యుత్ భద్రతపై ఏఈ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మానకొండూర్ సర్పంచ్ పృథ్వీ, పిట్టల మధు, కొట్టె నరేష్, ఏఈ ఫసీహ్‌అహ్మద్, మానకొండూర్ విద్యుత్ సిబ్బంది, రైతులు. వినియోగదారులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ముమ్మరం చేస్తాం

## - సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను రానున్న రోజుల్లో ముమ్మరం చేస్తామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖాన్‌సాయిపేట గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు చేరవేస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు రైతులకు కల్లాల్లో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామన్నారు. రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అద్యక్షుడు ఆకుల



కిరణ్,సర్పంచ్‌లు మంథని లింగయ్య, బండ రమేశ్, ఒరుగంటి శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘన సన్మానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి, కామారెడ్డికి బదిలీపై వెళ్తున్న టిఎస్‌పి భార్గవికి గురువారం రాత్రి గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిఫ్ కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్.రాజేందర్ హాజరై బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి టిఎస్‌పి భార్గవికి శాలువా కప్పి, పూలబొకే, జ్ఞాపికను అ ందజేసి ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేడ చక్రపాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోడ సమ్మయ్య, నాయకులు గోషిక ప్రకాష్, ఎరుకల ప్రదీప్ కుమార్, ఎం.కుమార్, పెట్టెం వెంకటేశ్వర్లు, మాట్ల హిణిని, గోదావరిఖని అడిప్పెట్ పిపి నంది రవీందర్‌తోపాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనుబాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండంలోని నాగారం గ్రామంలో శుక్రవారం వైభవంగా నిర్వహించిన శీతలదేవి భూలక్ష్మి మాలక్ష్మి గ్రామ శీల సహిత అదిత్యాది నవగ్రహ యంత్రమూర్తి ప్రాణప్రతిష్ట మహోత్సవ కార య్రక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరు సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఆయరారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్పంచ్ బూడిద మల్లేశ్, ఉపసర్పంచ్ బెల్లంకొండ భాసకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాం రాజశేఖర్, మద్దెల చంటయ్య, మాజీ ఎంపిటిసి బెల్లంకొండ సత్యనారాయణరెడ్డి, బూడిద శంకర్,ఎరుకల వెంకటస్వామి, దాసరి రాజు, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఐకెపి వివోఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెచేస్తున్న వివోఏలు శుక్రవారం సిఐటియు ఆధ్వర య్ంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్షేత్రస్తాయిలో ఐకెపి వివోఏలు గత 20 సంవత్సరాలుగా చాలిచాలని వేతనాలతో పనిచేస్తు మహిళా గ్రూపులను నడిపిస్తున్నారని ఆయన అన్నారు. వీరికి కనీసవేతనం అమలు చేయాలని 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. వివోఏలకు కేవలం రూ.3900 వేతనం ఇస్తు వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వివోఏ వేతనాలు పెరుగుతాయాని భావించినా పెరుగలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం వివోఏ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వీరిని సెర్ఫ్ ఉదో య్గులుగా గుర్తించాలని కనీసవేతనం రూ. 26,000వేలు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షురాలు రాజశ్రీ, మండల అధ్యక్షురాలు స్వప్న,కార్యదర్శి స్వప్న, ఉపాధ్యక్షురాలు మమత, సహాయకార్యదర్శి తిరుమల, సిఐటియు నాయకులు ఏల్పుల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రామారావు అమరత్వ స్ఫూర్తితో శ్రామిక వర్గ రాజ్య స్థాపనకు గొంతుకలవుదాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



అరుణోదయ సాంస్కృతిక సేనాని రామారావు అమరత్వ స్ఫూర్తితో శ్రామిక వర్గ రాజ్యం స్థాపనకు గొంతుకలవుదామని అరుణోదయ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నాగన్న, దాసులు అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం 4వ స్మారక సభను రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారితోపాటు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడారు. రామన్న పాట పోరుతూట అని, దోపిడీ నిర్మూలన కోసం సాగే వేటని అన్నారు. ముని వేళ్లతో డప్పుల మీదు నిప్పుల దరువులేచిన, రామారావు రాగాలు రాజాఙ్యన్ని ప్రశ్నించిందని వారు తెలిపారు. సభలో అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉదయగిరి, ఎస్‌కె.అబ్దుల్, ఐఎఫ్‌టియు రాష్ణట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ, రాష్ట్ర నాయకులు ఈ.నరేష్, ఎండి.ఖాజా మోయినోద్దీన్, అశోక్, అరుణోదయ రాష్ట్ర కోశాధికారి మల్లన్న, నాయకులు జ్యోతి, మల్లేష్, అరుణోదయ కళాకారులు అరుణ, శ్రీకాంత్, బానేష్, మల్లేష్, జ్యోతి తదితరులున్నారు.

# గ్రామదేవత ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి

## - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని రూరల్ - ప్రభాతవార్త



గ్రామదేవతల ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగారం గ్రామంలోని గ్రామదేవత ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాలొ ్గని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం గ్రామంలో శీతలదేవి భూలక్ష్మి మాలక్ష్మి గ్రామ శీల సహిత అదిత్యాది నవగ్రహ యంత్రమూర్తి ప్రాణప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించటం సంతోషకరమన్నారు. గ్రామదేవత ఆశీస్సులు గ్రామంలోని ప్రతి ఒక్కరిపైన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరైన జడ్పీ చైర్మన్‌కు ఉత్సవకమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ బూడిద మల్లేశ్, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బెల్లంకొండ దయాకర్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా



మంథని - ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం మేడే కానుకగా కేవలం రూ.1000పెంచటం కంటితుడుపు చర్యేనని ఆంద్రప్రదేశ్ లాగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ప్రభుత ్వం కంటితుడుపు చర్యగా మున్సిపల్ కార్మికులకు వెయ్యిరూపాయలు పెంచిందని దీనితో ఏవిధమైన లాభంలేదని పక్కరాష్టమైన ఆంద్రప్రదేశ్ లాగా మున్సిపల్ కార్మికులకు రూ.21,000 వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల శ్రమకు తగ్గట్టుగా వేతనం ఇవ్వాలని తెలంగాణలో కూడ ఆం ద్రప్రదేశ్‌లో అమలు చేస్తున్నట్లుగా అమలు చేయాలన్నారు. ఈ కార య్రక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, మున్సిపల్ కార్మికులు సింగారపు గట్టయ్య, మల్లేష్, శ్రావణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చుపేటలో కంటి వెలుగు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్, ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్‌లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్ మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధ పడుతూ, వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేదల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నారని, ఈ కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు అందించడంతోపాటు కంటి అద్దాలను కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాదవ్, మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు.

# వడగళ్ల వాన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలో కురిసిన వడగళ్ల వానకు నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు మండల పరిషత్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ఆయన అద్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. వడగళ్ల వాన నష్టపరిహారం ఇప్పటికి రాకపోవడంపై పలువురు సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను అదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలో పంట నష్టం జరిగిన పలు గ్రామాలలోని రైతులు పంటనష్టం జరిగిందని ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదని శాస్త్రీయంగా అంచనాలను రూపోందించలేదని ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. గుమ్లాపూర్ లో పూర్తి స్థాయిలో నివేదిక రూపోందించకుండా రైతులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ నిరసన వ్యక్తం చేశారు. రాగంపేట శివారులో సమ్మక్కపల్లి ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంకు నిర్మించాలని గతంలో పంపిన ప్రతిపాదనలు జాడలేదని క్రిష్ణారెడ్డి ప్రశ్నించారు. గ్రామ సచివాలయాల్లో ప్రజల దరఖాస్తులు ఫిర్యాదులకు రశీదు ఇవ్వాలని రాగంపేట గ్రామంలో 80 మరుగుదొడ్ల దరఖాస్తులు రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్నాయనిఅన్నారు. చాకుంటలో 100% పంటనష్టం జరిగిందని ఎంపిటిసి గోపు మంగ అధికారులను విజ్ఞప్తి చేశారు. వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పత్రికా రంగంలో కొన్ని దశాబ్దాలుగా నిస్వార్థ సేవ చేస్తున్న పాత్రికేయుల సేవలు మరువలేనివని,



వారికి రుక్మాపూర్ ప్రభుత్వ భూముల్లో ఇండ్ల స్థలాలను కేటాయించడంతోపాటు ఒక ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయించాలని తమ గ్రామ కార్యదర్శుల సమస్యలను పరిష్కారించాలని మండల పరిషత్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఇనుగొండ స్వరూపరాణి, మండల తహసీల్దార్ అంబటి రజిత, గంగాధర ఐసిడిఎస్ ప్రాజేక్టు సిడిపిఒ కస్తూరి, మండల పరిషత్ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, ఎంపిటిసిలు కట్టెకొల తార, కో ఆప్షన్ సభ్యులు షఫిక్ రహ్మాన్‌పాషా, రెవెల్లి సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, కోనేరుపల్లి సర్పంచ్ తులసమ్మ, కాట్నపల్లి సర్పంచ్‌లింగంపల్లి లావణ్య, వైద్యాధికారులు రమాదేవి, గుమ్లాపూర్ వైద్యాధికారి శ్రీకర్, విద్యుత్‌శాఖ ఏఇలు భూమయ్య, ఒంకార్, ఐకెపి ఎపిఎం నర్మద, తదితరులు పాల్గోన్నారు.

# ప్రజా సమస్యలపై పట్టింపులేని ప్రజా ప్రతినిధులు

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రజలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులు తీరుస్తారని వారికి నచ్చినవారికి ఓటు వేసి ప్రజా ప్రతినిధిగా గెలిపిస్తే తమసమస్యలు తీరుస్తారని పలువురు ప్రజలు కోరుకుంటారు. కాని అందుకు బిన్నంగా ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలు పట్టనట్లుగా ఉండడం విడ్డూరంగా ఉందని పలువురు అనుకుంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిదులైన ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అభివృద్ధి పనులపై నిలదిసేందుకు ఈ సమావేశంఒక వేదికగా ఉంటుంది. మండలంలోని ప్రజా ప్రతినిధులందరికి అధికారులకు మండల పరిషత్ కార్యాలయం నుండి పూర్తి స్థాయిలో సమాచారం ఉంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 11.00 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు అందిరికి ముందస్తుగానే ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారాన్ని అందించారు. కాని ఉదయం సరిగా 11.00 గంటలకు ఎంపిపి మండల సర్వసభ్య సమావేశంలో హజరు కాగా 11.24 నిమిషాలకు ఎంపిటిసిల కోరం నిండడంతో ఎంపిపి మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి ఎంపిటిసిలు మండల పరిషత్ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, ఎంపిటిసిల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి, గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, కాట్నపల్లి ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, చాకుంట ఎంపిటిసి గోపు మంగ,ఎంపిపితో కలిపి ఆరుగురి కోరం నిండగా సమావేశాన్ని నిర్వహించారు. మిగితా ఎంపిటిసి సభ్యులు గైర్హాజరు అయ్యారు. మిగిలిన వారు 12.00 గంటల వరకు కూడా హజరు కాలేదు. ఇదిలా ఉండగా సర్పంచ్‌లకు వారి సమస్యలను పరిష్కారించుకునేందుకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంచి వేదికగా ఉంటుంది. కాని 12.00 గంటల వరకు ముగ్గురు సర్పంచ్‌లు కాట్నపల్లి సర్పంచ్ లింగంపల్లి లావణ్య, కోనేరుపల్లి సర్పంచ్ తులసమ్మ, రెవెల్లి సర్పంచ్ కొత్తూరి లింగమ్మలు ముగ్గురు మాత్రమే సమావేశానికి హజరయ్యారు. మిగిలిన ఏ ఒక్క సర్పంచ్ కూడా సమావేశానికి హజరు కాలేదు. రైతులు వడగండ్ల వానకు నష్టపోయి, విద్యుత్ సమస్యలు భూ సమస్యలు, రెషన్‌కార్డుల సమస్యలు, త్రాగునీటి సమస్యలు, సాగునీటి సమస్యలు, తదితర సమస్యలు ఉన్నా ప్రజా ప్రతినిధులు సమావేశంలో లేకపోవడంతో ఆ సమస్యలకు



పరిష్కారం దొరికే అవకాశం లేదు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కనీసం సమయ పాలన కూడా లేదు. మండల సర్వసభ్య సమావేశం నిర్ణిత సమయానికి ప్రారంభమైన గంట వరకు కొందరూ హజరౌతున్నారు. దీనివల్ల తమ సమస్యలకు పరిష్కార మార్గం లభించదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు సమయపాలన పాటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# అన్నదాతకు అండగా



## - మద్దతు ధరకే కొనుగోళ్లు

## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్రావు అన్నదాతకు అండగా నిలుస్తున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ డిసిఎమ్ఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైతు మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. రైతు కష్టం తెలిసిన వ్యక్తి కెసిఆర్ అని రైతులను అదుకునేందుకు రైతుబీమా, రైతుబందు పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అకాల వర్షాలు గత కొద్ది రోజుల క్రిందట కురిస్తే ఆయన చలించిపోయి క్షేత్ర స్థాయిలో పంటల సందర్శన చేసి ఎకరాకు పదివేల రూపాయాల నష్ట పరిహారాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతి రైతు నష్టపోవద్దనే సంకల్పం కెసిఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగురవీందర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్ ఫోరం అద్యక్షులు మాదూరి శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉస్కెమల్ల మధు, కొత్త గంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, గుడిపాటి వెంకటరమణారెడ్డి, సత్తు నర్సయ్య, గాండ్ల లక్ష్మణ్, దండెక్రిష్ణ, నలుమాచు రామక్రిష్ణ, తదితరులు పాల్గోన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్**

*గంగాధర ప్రభాతవార్త:*



రాష్ట్రంలో మహిళల సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని మధురనగర్‌లో మహిళలకు సంఘ భవనం కోసం శుక్రవారం భూమి పూజ చేశారు. వీలైనంత త్వరగా భవనాన్ని పూర్తి చేసి మహిళా సంఘం వారికి అప్పజెప్పాల్సిందిగా కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. మహిళా సంఘం భవనానికి ఎనిమిది లక్షల ఆరువై వేల కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అద్యక్షులు మేచినేని నవీన్‌రావు, ఎంపి చైర్మెన్ లోకి ఎల్లయ్య, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు మడ్లపల్లిగంగాధర్, స్థానిక సర్పంచ్ వేముల లావణ్య అంజి, సర్పంచ్‌లు దామోదర్ కంకణాల విజేందర్ రెడ్డి, పిఎస్‌సిసి వైస్ చైర్మెన్ వేముల భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మెన్ సామంతుల సీన్ తుం మాల్లారెడ్డి, రామిడి సురేందర్ పంజాల అంజాగౌడ్, మేక వినోద్, చందు మహిళా సంఘం సిసి శైలజ, మహిళా సంఘం విఒఏలు మహిళలు తదితర నాయకులు పాల్గోన్నారు.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్బంగా కుంకుమ పూజలనుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు జ్ఞాన సరస్వతి అమ్మవారికి పంచామృతాలతోని అభిషేకం చేశారు. అనంతరం పలువురు మహిళలు ఆలయంలో కుంకుమ పూజలను నిర్వహించగా, వెదపండితులు శ్రీ బాష్యంనవ్యకుమార్ వారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలనుఅందజేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి అర్చన కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం పల్లకిసేవా, ఉంజల్ సేవా, భక్తుల సందడితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ వారి సేవలను అందించారు.

# కాశీ పాదయాత్ర దంపతులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన గురుస్వామి దండె రవీందర్ కాశీ దర్శనానికి పాదయాత్రగా చేరుకుని దైవ సంకల్పంతో తన మొక్కులు చెల్లించుకుని వచ్చిన సందర్బంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆద్వర్యంలో పట్టణంలోని జ్ఞాన సరస్వతిఆలయంలోదండె రమాదేవి రవీందర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వేద పండితులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు వారికి వేద మంత్రోచ్చరణ మద్య ఆశీర్వచనాలను అందజేశారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు అందరూ ఆ దంపతులకు బంగారు ఉంగారాన్ని బహుకరించారు. సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సన్మాన గ్రహిత మాట్లాడుతూ దేవుని కృప ఉంటేనే ఏదైనా సాద్యమవుతుందని అన్నారు.

# రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

- మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట కొత్త మార్కెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా 1962 రూపాయల మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకుని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కేడీసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాతకాల రమేష్, గాజుల భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, ఎగిత అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఫంక్షనల్ వర్టికల్స్ అమలుపై నిరంతర పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి..








**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పోలీస్ శాఖలో అమలు చేస్తున్న వర్టికల్స్ విషయంలో ప్రతి పోలీస్ అధికారి శ్రద్ధ వహించి సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ శాఖ అమలుచేస్తున్న వివిధ రకాల వర్టికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు,సిబ్బందికి ప్రశంస పత్రాలు,రివార్డులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫంక్షనల్ వర్టికల్ ద్వారా పోలీస్ అధికారులకు సిబ్బందికి పనిభారం తగ్గుతుంది.టెక్నాలజీ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించవచ్చని పని విభజన,రోల్ క్లారిటీ ద్వారా ప్రతి ఒక్కరికీ బాధ్యత పెరుగుతుందని తెలిపారు.ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు సిబ్బందిని అభినందించారు.ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతినెల (కెపిఐ రివార్డులు) అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు,అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు,అవార్డులు పొందాలని సూచించారు.కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఆన్లైన్ డాటా నమోదు పరిచిన విధంగా సిసిటిఎన్ఎస్ అండ్ టిఎస్ కాప్ ఆధారంగా వారి యొక్క పనితనాన్ని బట్టి రివార్డ్సు అవార్డ్సు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రజలకు మరింత వేగవంతమైన,నాణ్యమైన సేవలు అందించేలా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు.కెపిఐ రివార్డ్సు అందుకున్న వారి వివరాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (03),ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (03),రిసెప్షన్ (03),బ్లూ కోల్ట్స్ (06),సెక్షన్ ఇంచార్జ్ (03),స్టేషన్ రైటర్స్ (03),సిడిఓ కోర్టు (03),టెక్ టీమ్ (03),ట్రాఫిక్ వర్టికల్ (03),5ఎస్ (03),సెక్షన్ ఇంచార్జ్ (03),రియలైజేషన్ (03),సమన్స్ అండ్ వారెంట్స్ (06),డిసిఆర్బీ (03),ఐటీ కోర్ (04),మొత్తం 52 మంది ,పోలీస్ అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు (కెపిఐ రివార్డ్సు) అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.బి,డిసిఆర్బీ,ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్‌రాజు, శ్రీనివాస్, సరిలాల్, ఎస్సైలు, ఎఎస్సైలు, సిబ్బంది, డిసిఆర్బీ, ఐటీకోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు పల్లె, బస్తీ దవాఖానాలు

- తీగలగుట్టపల్లిలో బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన ప్రారంభం
- కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జిల్లా మానసిక ఆరోగ్య చికిత్స కేంద్రం ప్రారంభం
- గ్రామీణ ప్రాంతాలపై ఎక్కువ శ్రద్ధను కనబరచాలి
- రాష్ట్ర బిసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు పల్లె, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి చక్కని వైద్య సేవలు అందిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి గ్రామం 1వ డివిజన్‌లో బస్తీ దవాఖానా, పల్లె దవాఖానాలను జిల్లా పరిషత్ చైర్పన్, కలెక్టర్, మేయర్‌లతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. అనంతరం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా మానసిక ఆరోగ్య చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కొరకు ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ప్రజలందరికి నాణ్యమైన వైద్యం అందేలా ఆసుపత్రులను, వైద్య కళాశాలలను ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దవాఖానాల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించిందన్నారు. కేసీఆర్ కిట్స్, న్యూట్రిషన్ కిట్స్, భాగ్యలక్ష్మి తదితర పథకాల వల్ల వివిధ ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన పురోగతిని సాధించింది అన్నారు. ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువు చేసేలా 5వేల నుండి 10 వేల లోపు జనాభా గల నాన్ మెట్రో యూఎల్బిలలో బస్తిదవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ దవాఖానాలను శనివారం మినహా అన్ని రోజులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా టెలి కన్సల్టేషన్ విధానాన్ని కూడా ప్రారంభించిందని పేర్కొన్నారు. వైద్యం మాత్రమే కాదు వైద్య పరీక్షలకు ప్రజలు అవస్థలు పడకుండా తెలంగాణ డయోగ్నోస్టిక్ సేవలను ప్రారంభించి 57 రకాల వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలపై డాక్టర్లు ఎక్కువ శ్రద్ధను కనబరచాలని తెలియజేశారు. అంతకుముందు పల్లెదవాఖానాలో మంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు వైద్యపరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, వైద్యాఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# కమనీయం శ్రీవారి కళ్యాణం



**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** మండలంలోని మేడిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం వేద పండితులు కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా...స్వామి వారి ఎదుర్కోలు, పుణ్యాహవచనం, పూర్ణాహుతి, నవగ్రహ పూజ నిర్వహించగా...స్వామి వారికి పట్టు వస్త్రాలు సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి దంపతులు సమర్పించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి నాయకురాలు జంగిలి సునీత వెంకటేష్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు పుల్ల జగన్‌గౌడ్, బిజ్జారపు శ్రీనివాస్, కొమిరెడ్డి లింగారెడ్డి, పీసు రాజేందర్, పీసు నరేష్, ఇల్లెందుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ఈటల



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట బిజెపి నేతలు మోటం వెంకటేష్, గెల్లు కుమార్, రాకేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

**వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే..:** వీణవంక మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ఈటల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఈటలను అక్కడ ఉన్న ఆంజనేయ భక్తులు సన్మానం చేశారు.

## మన ఊరు మనబడి పనులు త్వరితగతిన పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**కరీంనగర్ ప్రభాతవార్త:** సర్కారు బడులను ఆధునీకరించి, విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించే దిశగా చేపట్టిన మన ఊరు మనబడి పనులను పూర్తి చేస్తున్న విద్యాసంవత్సరానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంపిడిఒలు, ఎంఈఓలు, ఏఈలు, ఎస్ఎంసీ చైర్మన్‌లతో మన ఊరు మన బడి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా జిల్లాలోని 230 పాఠశాలల్లో వసతుల కల్పన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలకు వచ్చే ప్రతి మెటీరియల్ స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, పనులను పూర్తిచేసి బిల్లుల నమోదు ప్రక్రియ పూర్తయిన వాటి చెల్లింపులో ఎటువంటి ఆలస్యం జరగడం లేదని తెలిపారు. ఇంకా పూర్తిచేయవలసిన ఉన్నట్లయితే రాత్రింబవళ్లు పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల పనులను ఎంపీడీఓలు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని, పనులలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకునే బాధ్యత ఎంఈఓలదే అని తెలిపారు. పనులను త్వరగా పూర్తిచేయడంలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పనులను ఎప్పటికప్పుడు ఎంపిడిఓలు, ఎస్ఎంసిలతో మండలస్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్‌రావు, డిఆర్డిఓ శ్రీలత, డిపిఓ వీరబుచ్చయ్య, ఈఈ పిఆర్ శ్రీనివాసరావు, ఈఈ పబ్లిక్ హెల్త్ సంపత్‌రావు, ఈఈ ఐడిసి విరుపాక్ష, ఎంఈఓలు, ఎంపీడీఓలు, ఎస్ఎంసి చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

